ANDHRA BHOOMI
SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74083
Office — 72244

THE POPULAR TELUGUG DAILY PUBLISHED FROM THE CAPITAL

ఉదయం ★★ Regd.A-309

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఆంధ్రభూమి చందారేట్లు

	ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	ఏమోసం ద్వారా
సంవత్సరానికి	రు.27.00	28.00	36.00
అర్ధసంవత్సరానికి	రు.14.00	15.00	19.00
మూడు నెలలకు	రు. 7.00	8.00	10.00
ఒక నెలకు	రు. 2.35	—	—

వివరాలకు → జనరల్ మేనేజర్, ఆంధ్రభూమి, సికింద్రాబాద్ (ఆం.ప్ర.)

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

స్పెషల్ 99 అంగుళాలకు కాలం అంగుళానికి	4.00
కంట్రాక్టు 100 అంగు. 12 నెలలకు "	3.00
కంపెనీ, మండ్రధు. కోర్టు నోటీసులు "	6.00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు "	4.00

అడ్వర్టయిజ్‌మెంటు మేనేజర్, ఆంధ్రభూమి, సికింద్రాబాద్ (ఆం.ప్ర.) → వివరాలకు

File Copy — Dept. of Information and Public Relations, Hyd. A.P. 110945

సంపుటి 4 : సంచిక 331 * సికిందరాబాద్ 5 9-1964 శనివారం * 4 పేజీలు : 7 పైసలు

సమ్మె జరపడానికే ఆర్.టి.సి.

సిబ్బంది నిర్ణయం

ముఖ్యమంత్రి ప్రకటించిన బత్యం హెచ్చింపు పట్ల అసంతృప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 4

కరువుభత్యం ఐదురూపాయలు హెచ్చించినప్పటికీ, ఈనెల 15వ తేదీనుండి లోగడ నిర్ణయించు కున్నట్టుగా ఆర్.టి.సి. సిబ్బంది నిరవధిక సమ్మె కొనసాగుతుంది.

ఆంధ్రప్రదేశ్ వర్కింగు జర్నలిస్టుల యూనియన్ కార్యాలయంలో నేడు విలేఖరులగోష్ఠిలో ఆర్.టి.సి. సిబ్బంది యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. యల్ అంజయ్య పై విషయాన్ని ప్రకటించారు. సిబ్బందిలో కొన్నివర్గాలకు కరువుభత్యం ఐదు, ఆరు రూపాయల మేరకు హెచ్చించిన విషయం పేర్కొంటూ, యూనియన్ కోర్కెలతో దానికి సంబంధం లేదని ఆయన అన్నారు. 1961 లో రోడ్డు రవాణా కార్పొరేషన్‌తో యూనియన్ కుదుర్చుకొన్న ఒప్పందానికి ముఖ్యమంత్రి ప్రకటన అనుగుణంగా లేనందున సమ్మెనోటీస్ ఉపసంహరింపజేయలేమని ఆయన స్పష్టీకరించారు. జీవన వ్యయం పెరుగుదల మేరకు ప్రతిఫలం ముట్టే రీతిలో కరువు భత్యాన్ని పెంచవలసినదిగా యూనియన్ కోరినదని ఆయన వివరించారు. ముఖ్యమంత్రి ప్రకటన పట్ల శ్రీ జి.సంజీవరెడ్డి హర్షాన్ని వ్యక్తపరచడాన్ని శ్రీ అంజయ్య ఖండించారు.

13 వేల మంది సమ్మెలో పాల్గొనగలరనీ, తమ యూనియన్ సాయకత్వాన 10వేలమంది ఉన్నారనీ ఆయన అన్నారు. సూపర్వైజరీ సిబ్బంది సమ్మె విషయంలో ఇంకా నిర్ణయం గైకొనవలసి ఉన్నదని ఆయన అన్నారు. కరువు భత్యం, సర్వీస్ సంబంధాల విషయంలో యూనియన్ కోర్కెలను అంగీకరించే వరకు సమ్మెకొనసాగ గలదని ఆయన అన్నారు. ఆర్.టి.సి సిబ్బందిలో 80 శాతం సమ్మె బ్యాలట్‌లో పాల్గొన్నారనీ అందులో 95 శాతం సమ్మె నివయాన్ని బలపరచారనీ ఆయన నిర్ణరించారు.

కరువుభత్యం 15 రూపాయలు హెచ్చించాలని యూనియన్ కోరినట్టు శ్రీ అంజయ్య వివరించారు.

1961లో యూనియన్‌కు, కార్పొరేషన్‌కు మధ్య జరిగిన ఒప్పందానికి అనుకూలంగా ఈ సెప్టెంబరు నెలలో కరువుభత్యాన్ని సవరించి, జీవనవ్యయం దృష్ట్యా పెంచవలసి ఉన్నదనీ 1961లో జీవనవ్యయ సూచి 218 పాయింట్లు కాగా ఇప్పుడది 246 పాయింట్లకు అంటే 31 పాయింట్లు పెరిగినదనీ తదనుగుణంగా కరువుభత్యం పెంచాలని ఆయన అన్నారు.

వివిధ పరిశ్రమలలో ఈ మధ్య కాలంలో కరువుభత్యం పెక్కు పర్యాయాలు పెంచినదనీ ఆర్.టి.సి.లో మాత్రం 1949నుండి పెంపుదలే లేదనీ కరువుభత్యం యూనియన్ డిమాండ్లలో ప్రధానమైనదైనప్పటికీ మిగిలిన వి కూడా ముఖ్యమైనవేనని వాటి విషయంలో కూడా పట్టుదల వహించగలమని ఆయన అన్నారు.

యూనియన్ కోర్కెలన్నిటిని అంగీకరిస్తే కార్పొరేషన్‌కు అదనంగా 24 లక్షల రూపాయలు ఖర్చు కాగలదనీ ఆర్.టి.సి. ఆధునిక పద్ధతులలో పునర్వ్యవస్థీకరించడంద్వారా 36 లక్షల రూపాయలు ఆదాకాగలదని ఆయన అన్నారు.

గంజాయి, నల్లమందు దొంగ రవాణా నిరోధానికి నిఘా

ఎక్సైజు మంత్రి అప్పారావు సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 4

నిషా వస్తువులకు సంబంధించిన విషయాల గురించి చర్చించడానికి ఇక్కడ జూబిలీహాలులో జరుగుతున్న ఆరవ దక్షిణ మండల సమావేశాన్ని ప్రారంభిస్తూ నల్లమందు, గంజాయి అక్రమ రవాణాపై కఠినమైన అదుపు అమలు పరచడానికి రాష్ట్రాల మధ్య సన్నిహిత సంబంధం ఉండడం అవసరమని ఎక్సైజ్, మద్య నిషేధ శాఖల మంత్రి శ్రీ యం.ఆర్.అప్పారావు పేర్కొంటూ గంజాయి, నల్లమందు సాగు దక్షిణ రాష్ట్రాలలో అంతగా లేదు. మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో అధికంగా ఉందనీ, ఆ రెండు రాష్ట్రాలనుండే దొంగ రవాణా సాగుతున్నదనీ, రాష్ట్రాల మధ్య ఉమ్మడిగా గట్టి బందోబస్తు ఏర్పాటు జరగనంత వరకు దక్షిణ రాష్ట్రాలకు దొంగ రవాణాను అరికట్టడం సంభవం కాదని మంత్రి అన్నారు.

మధ్యప్రదేశ్ నుండి రాజమండి మీదుగా దక్షిణ రాష్ట్రాలకు దొంగ రవాణా సాగుతున్నదని కాబట్టి రాష్ట్రాల మధ్య సన్నిహిత సంబంధాలుంటేనే అదుపుదల సాధ్యం కాగలదని ఆయన అన్నారు.

కాంగ్రెస్‌సభకు వచ్చే వారికి శాకాహారమే పెట్టాలని విజ్ఞప్తి

గుంటూరు, సెప్టెంబర్ 4

జీవరక్షాసంఘ కార్యనిర్వాహకవర్గం ఇటీవల సమావేశమై నవంబరు మొదటి వారంలో జరుగనున్న అఖిల భారత కాంగ్రెసు మహాసభలకు వచ్చే ప్రతినిధులకు శాకాహార భోజనాల ఏర్పాటు చేయాలని ఆహ్వాన సంఘాధ్యక్షునికి విజ్ఞప్తి చేస్తూ తీర్మానించారు.

గోధుమలో గనుప ఖనిజం కలిపి

హైదరాబాదు, సెప్టెంబరు 4 (ఎ.ఎస్.ఎస్)

హైదర్‌గూడాలోని వర్షాలు గవర్నమెంటు చౌకదుకాణంలో ఇనుప ఖనిజం కలిపిన గోధుమ అమ్ముతున్నారు.

కొనిన వెళ్ళుడు శ్రీ రామగోపాలరెడ్డి నేడొక పత్రికా ప్రకటనలో పై విషయం తెలియజేశారు.

గోధుమలో నాలుగో వంతు ఇలా ఖనిజం కలుస్తున్నదని ఆయన పేర్కొన్నారు.

గోధుమలో ఇనుప ఖనిజం కలిపి గురించి వ్యవసాయమంత్రికీ, కలెక్టరుకు విన్నవించినప్పటికీ 24 గంటలు గడచినప్పటికీ ఎవ్వరూ పట్టించుకోనలేదని ఆయన విమర్శించారు గోధుమ ఇప్పటికీ అదే పరిస్థితిలో అమ్మడం జరుగుతున్నట్టు శ్రీ రామగోపాలరెడ్డి తెలియచేశారు.

కేరళ కాంగ్రెస్ నాయకులతో పాటిల్ చర్చల వైఫల్యం

ట్రివేండ్రం, సెప్టెంబర్ 4 (పి.టి.ఐ)

మంత్రివర్గ సంక్షోభం నివారించడానికి నేడు ఇక్కడికి వచ్చిన శ్రీయస్.కె పాటిల్ కేరళ ముఖ్యమంత్రి శ్రీ శంకర్ తోను, ఇతర మంత్రులు, కె.పి.సి.సి. నాయకులు, తిరుగుబాటు కాంగ్రెస్ శాసన సభ్యులతోను, నాయర్ సర్వీస్ సొసైటీ శ్రీ మన్నత్ పద్మనాభంతోను చర్చలు జరిపారు. చర్చల అనంతరంకూడా పరిస్థితి నిన్నటిమాదిరిగానే ఉన్నట్టు తెలుస్తున్నది. మంత్రివర్గ ఆనుయాయులు అవిశ్వాస తీర్మానాన్ని ఎదుర్కొనడానికే కృతనిశ్చయులై ఉండగా తిరుగుబాటుదారులు మంత్రివర్గ రాజీనామాకోసం పట్టుబడుతున్నారు. శ్రీ పాటిల్ ప్రధాని శ్రీ శాస్త్రి పనుపున ఇక్కడికి వచ్చారు. శ్రీ పాటిల్ తోపాటు శ్రీ రాజగోపాలన్ కూడా చర్చలలో పాల్గొన్నారు.

శ్రీ కామరాజ్ ఈనెల మూడవ వారం ఇక్కడికి వచ్చినప్పుడు పార్టీ నాయకత్వంపైగల ఆరోపణలు పరిశీలిస్తానని క్రమశిక్షణగల కాంగ్రెసు వాదులుగా వ్యవహరించాలని శ్రీ పాటిల్ తిరుగుబాటు దారులకు ఉద్బోధించినట్టు తెలుస్తున్నది.

మంత్రివర్గం రాజీనామాచేయాలని శ్రీ పాటిల్ సూచించలేదని, అవిశ్వాస తీర్మానం ఆమోదించడం జరిగితే కాంగ్రెస్ ప్రతిష్ఠ పడిపోగలదని మాత్రమే ఆయన కె.పి.సి.సి. శాసన సభా కాంగ్రెస్ పార్టీల సంయుక్త సమావేశంలో చెప్పారని కాంగ్రెస్ పార్టి వర్గాల ద్వారా తెలిసింది.

శ్రీ పాటిల్ తన చిరకాలమిత్రుడైన ముఖ్యమంత్రి నాయకుడు భక్తవత్సలంతో కలుసుకోన్నట్టు సమావేశంలో చెప్పారని కూడా వార్త.

శంకర్ మంత్రివర్గం వెంటనే రాజీనామా చేయాలని, అసెంబ్లీలో అవిశ్వాసతీర్మానం ఆమోదంవరకూ చూడకూడదని శ్రీ మన్నత్ పద్మనాభన్ శ్రీ పాటిల్‌కు చెప్పినట్టు తెలుస్తున్నది. తిరుగుబాటు దారుల ఫిర్యాదులను అధిష్ఠాన వర్గం ఖాతరు చేయడం లేదని శ్రీ మన్నత్ ఆరోపించినట్టు కూడా తెలిసింది.

చర్చల తరువాత శ్రీ పాటిల్‌ను పత్రికా విలేఖరులు కలుసుకోగా అందరికీ చెప్పినదే విన్నాం. మేం న్యాయమూర్తులం కాము. మీ మాదిరిగానే రిపోర్టర్లము అని ఆయన సమాధానం చెప్పారు. శ్రీ పాటిల్ రేపు కూడా చర్చలు కొనసాగిస్తారు.

శంకర్ మంత్రివర్గం రాజీనామా చేయాలని, ప్రస్తుత మంత్రివర్గ సభ్యులైన శ్రీ కుక్‌హంబు, తెడా పి.పి. ఉమర్ కోయా నాయకత్వంలో మరొక కాంగ్రెస్ మంత్రివర్గ మేర్పడితే సమర్థించడానికి తన కెట్టి అభ్యంతరంలేదని తిరుగుబాటు వర్గ నాయకుడు శ్రీ కె.యం. జార్జి శ్రీ పాటిల్‌కు చెప్పినట్టు యు.యన్.ఐ. తెలుపుతున్నది.

'ఆజాద్' కాశ్మీర్ జెండా స్థానే పాక్ పతాకం

శ్రీనగర్, సెప్టెంబర్ 4 (పి.టి.ఐ)

పాక్ ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతం ముఖ్య పట్టణమైన ముజఫర్‌బాద్‌లో ("ఆజాద్" కాశ్మీర్ ప్రభుత్వం) అధ్యక్షుని భవనంపై "ఆజాద్ కాశ్మీర్" జెండాను తొలగించి ఆ స్థానంలో పాకిస్తాన్ పతాకాన్ని ప్రతిష్ఠించినట్టు ఇక్కడకు అందిన వార్తలు పేర్కొంటున్నాయి.

'ఆజాద్' కాశ్మీర్ ప్రభుత్వం అధ్యక్షుడు కె. హైదర్, కుర్షీద్ బర్తరఫ్ ఫలితంగా ఈ మార్పు జరిగినట్టు భావిస్తున్నారు.

గోరా, మరి కొందరు కార్యకర్తలు ముఖ్యమంత్రి నివాసమైన "ఫెయిర్ లాన్స్" వద్ద నిన్న సత్యాగ్రహం ప్రారంభించిన దృశ్యం.

(ఇంటర్నేషనల్ ప్రెస్ ఫోటోస్).

ఇండోనీషియా గెరిల్లాలకై బ్రిటిష్ సైనికుల గాలింపు

కౌలాలంపూర్ సెప్టెంబర్ 4

ఇండోనీషియా గెరిల్లాలను, పేరా ట్రూప్స్‌ను అణచి వేయడానికి, బ్రిటిష్ గూర్ఖా సైనికులు, కామన్వెల్తు రిజర్వు సైన్యంలోని న్యూజిలాండ్ సైనికులు నేటి రాత్రి మలయా అడవులలోకి ప్రవేశించారు.

సైనా-మలయా, జాతీయులకు మధ్య నేడు తిరిగి చెలరేగిన దౌర్జన్య సంఘటనలను అణచి వేయడానికి సింగపూర్ పంపించిన మలయా సైనికులు స్థానే యీ బ్రిటిష్ సైన్యాలు పని చేస్తాయి. సింగపూర్ సంఘటనలలో నేడు గుర్తు మరణించారు. సుమారు [illegible] మందికి గాయాలు తగిలాయి

దేశ వ్యాప్తంగా అత్యవసర పరిస్థితి అమలులోకి రావడంతో సాయుధ సైనికులు శేలక ప్రదేశాలలో గస్తీ తిరుగుతున్నారు.

ముఖ్యమంత్రి నివాస గృహంముందు గోరా సత్యాగ్రహం ప్రారంభం

హైదరాబాద్, సెప్టెంబర్ 4

శ్రీ గోరా (గోపరాజు రామచంద్రరావు) మరి 19 మంది రాజభవన్ లోని ముఖ్యమంత్రి అధికార నివాస గృహం "ఫేర్ లాన్స్" వద్ద నేడు ఉదయంనుండి ఆడంబరం [illegible] సత్యాగ్రహం ప్రారంభించారు. సత్యాగ్రహులలో ముగ్గురు మహిళలుకూడా ఉన్నారు.

అంతకు ముందు వారు గాంధీ భవనం నుండి ముఖ్యమంత్రి అధికార నివాస గృహంవరకు ఊరేగింపుగా వచ్చారు.

మంత్రులు ఆడంబరానికి స్వస్తి చెప్పాలి, మంత్రులు మా సేవకులు. గాంధీ రాజ్యంరావాలి మంచి ప్రభుత్వం కావాలి-అని చారి పొడుగునా నినాదాలు చేశారు. శ్రీ గోరా కొమాండుడు శ్రీ లవణం, భార్య శ్రీమతి సరస్వతి. సత్యాగ్రహుల బృందం నడ్డుడు కాసా ఫేర్ లాన్స్‌కు వస్తూదారిలో వీధి మొగలలో సమావేశాలు జరిపి ఆడంబర వ్యతిరేకోద్యమం గురించి వివరించారు.

ముఖ్యమంత్రి నివాసగృహం గేటు వద్ద సత్యాగ్రహులను పోలీసులు నిలిపివేశారు. గేటువద్ద కలబడి పికెటింగు చేయడానికి ఒక్క శ్రీ గోరాకుమాత్రం అనుమతించి తక్కిన వారిని కొన్ని అడుగులవెనక్కు జరిపి వారికిఅడ్డంగా పోలీసులు నిలిచారు. రోడ్డుమధ్యనుండిసత్యాగ్రహులను దూరం జరుపడానికి పోలీసులు ప్రయత్నించగా వారు రోడ్డు మీదే కూర్చుండిపోయారు. ట్రాఫిక్ కు అంతరాయం కలుగకుండా ఉండడానికి సత్యాగ్రహులను బలవంతగా పక్కకు నెట్టారు.

సత్యాగ్రహులలో దిగువవారున్నారు: శ్రీ గోరా, శ్రీమతి సరస్వతి, శ్రీ లవణం, శ్రీ కాసా, శ్రీరాధాకృష్ణరావు శ్రీమతి యస్. శకుంతలమ్మ, శ్రీమతి పి. మణి, శ్రీయుతులు ప్రత్తిశేషయ్య, సుబ్బారావు, పి. వెంకటరత్నం, సింహం. వెంకటరాజు, జానకి రామరాజు, సోమేశ్వరరావు. అచ్చయ్య మాణేశ్వరరావు. శ్రీమతి రాధ. శ్రీ వేలాయుధరాజు శ్రీ నరసింహారెడ్డి, శ్రీ అప్పారావు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి పర్యటనలో ఉన్నారు. ఇతరమంత్రులు ఇళ్ళముందర కూడా సత్యాగ్రహం ప్రారంభించే విషయం నేడు నిర్ణయం కాగలదని శ్రీ గోరా పత్రికా విలేఖరులకు చెప్పారు. మంత్రులు చిన్న ఇండ్లలో ఉండాలని, వేతనాలను అలవెన్సులను తగ్గించుకోవాలని గోరా అభ్యర్థించారు. మంత్రులు ఏర్పాటుచేసే విందులు, మంత్రులు పాల్గొనే విందులవద్ద పికెటింగ్ చేయనున్నట్టుకూడా శ్రీ గోరా ప్రకటించారు. ఇతర రాష్ట్రాలనుండి సత్యాగ్రహులు వస్తున్నారు.

సత్యాగ్రహుల అరెస్టు, విడుదల

సత్యాగ్రహులు నేడు 3 గంటలవరకు అక్కడే కూర్చున్నారు. 3-30 గంటలకు పోలీసులు అందరిని అరెస్టు చేస్తున్నామని చెప్పి సిటీకైం స్టేషన్‌కు తీసుకు వెళ్ళారు. కాకపోతేలకు ఆటంకం కలిగించకూడదని హెచ్చరించి సాయంత్రం 6 గంటలకు విడుదల చేశారు.

పరకాల ముసిపాలిటీ చైర్మన్ శ్రీ నరసింహారెడ్డి (స్వతంత్రపార్టీ) శ్రీ అప్పారావు అనుకోకుండా వచ్చినవారు సత్యాగ్రహులలో చేరారు.

పంచాయతీలకు ఆర్థిక సహాయం

ఆంధ్రప్రదేశ్‌లో త్వరలోనే ప్రత్యేక సంస్థ స్థాపన

న్యూఢిల్లీ సెప్టెంబర్ 4 (యు.ఎన్.ఐ)

పంచాయతీలకు ఆర్థిక సహాయం చేస్తుండటానికిగాను, ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్‌ను త్వరలో ఏర్పాటుచేస్తారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఈ ఫైనాన్స్ కార్పొరేషన్ పథకం విజయవంతమైతే ఇతర రాష్ట్రాలకు కూడా దీనిని విస్తరింపచేస్తారు.

సంతానం కమిటీ సిఫార్సులను పురస్కరించుకుని ఇలా ఫైనాన్స్ కార్పొరేషన్‌ను ఏర్పాటుచేస్తున్నారు.

నేడే రాష్ట్రపతి రాధాకృష్ణన్ 77వ జన్మదినం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4 (పి.టి.ఐ)

రేపు రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ 77వ జన్మదినం.

డాక్టర్ రాధాకృష్ణన్ జన్మదినోత్సవాన్ని దేశవ్యాప్తంగా ఉపాధ్యాయుల సంతోషదినంగా జరుపుతారు.

రేపుఉదయం ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ ప్రధాని శాస్త్రి, బహదూర్ శాస్త్రి, కేంద్రమంత్రులు, పార్లమెంటు సభ్యులు, ఇతరులు రాష్ట్రపతికి శుభాకాంక్షలు తెలుపుతారు. తనకు శుభాకాంక్షలు తెలియజేయ వచ్చినవారిని ఉదయం 9-15 గంటలకు రాష్ట్రపతి భవన్ ఆవరణలోని మొగల్ గార్డెన్స్‌లో ఆయన కలుసుకుంటారు.

బాల్ కాంక్షిణి డాక్టర్ రాధాకృష్ణన్ గౌరవార్థం సాయంత్రం బాలల కార్యక్రమం ఏర్పాటుచేసింది. ఆయన మొగల్ గార్డెన్స్‌లో బాలలను కలుసుకొని, వారు ప్రదర్శించే జానపదనృత్యం తిలకిస్తారు.

నెహ్రూ మ్యూజియంగా తీన్‌మూర్తి భవనం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4 (పి.టి.ఐ)

న్యూఢిల్లీలో శ్రీ నెహ్రూ నివసించిన తీన్‌మూర్తి భవనాన్ని నెహ్రూ స్మారక మ్యూజియంగా రూపొందిస్తారు.

ఈ గృహంలోని గ్రంథాలయంతోపాటు ఈ భవనాన్ని నెహ్రూ స్మారక చిహ్నంగా తయారుచేయడం జరుగుతుంది.

కేంద్ర ప్రభుత్వం అత్యున్నత స్థాయిలో నేడు ఈ నిర్ణయం గైకొనింది.

జవాహర్ లాల్ నెహ్రూ స్మారక నిధి జాతీయసంఘం కార్యక్రమవిభాగం ఉపసంఘం చేసిన సిఫార్సులపై ప్రభుత్వం నేడు నిర్ణయించింది.

నెహ్రూ జన్మదినమైన నవంబరు 14వ తేదీన ప్రారంభోత్సవం జరపడానికి వీలుగా మ్యూజియాన్ని త్వరలో సిద్ధం చేస్తారు.

స్యూయార్క్ ప్రత్తి

స్యూయార్క్ సెప్టెంబర్ 4

ప్రారంభ ధర	31-85
ముగింపు ధర	31-75

భారత సరిహద్దుల సమీపంగా చైనాలో అనేక రోడ్ల నిర్మాణం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4 (యు.ఎన్.ఐ.)

సరిహద్దు సమీపంలో చైనీయులు అనేక రోడ్లను నిర్మిస్తున్నారని చైనా దురాక్రమణలో ఉన్న లడక్ ప్రాంతంలో వారు నిర్మించిన చౌకీలతో యీ రోడ్లను కలుపుతున్నారని యిక్కడకు చేరిన సమాచారం వల్ల తెలుస్తోంది.

పేంగు-లాసాల మధ్య చైనీయులు ఒక రైలు మార్గాన్ని కూడా నిర్మిస్తున్నారు. ఈ రైలు మార్గం నిర్మాణం 1966 నాటికి పూర్తవుతుందని తెలుస్తోంది.

అక్సాయ్‌చిన్ రోడ్డును వెడల్పు చేశారు. సింకియాంగు నుండి సాంగై వరకు నిర్మించిన రోడ్డుతో ఈ రోడ్డును కలిపారు.

టిబెట్ సరిహద్దు నుండి ఖాట్మండూ వరకు చైనా నిర్మిస్తున్న రోడ్డు పనులు వేగంతో పూర్తవుతుంది. చైనా-పాకిస్తాన్‌ల మధ్య వ్యాపార మార్గమైన హుంజ - సింకియాంగ్ మార్గాన్ని త్వరలో ప్రయాణాలకు తెరుస్తారు.

ఈ రోడ్డు, రైలు మార్గాలపై కార్యకలాపాలు గైకొంటుంది.

సరిహద్దు ప్రాంతాలలోని కీలక ప్రాంతాలను కలుపుతూ, చైనా యింకా అనేక రోడ్లను, బ్రిడ్జీలను నిర్మిస్తోంది

అవినీతి నిరోధానికై శాసన సవరణలు

వచ్చే పార్లమెంట్ సమావేశంలో బిల్లుల ప్రతిపాదన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4 (పి.టి.ఐ)

అవినీతి నిరోధంపై సంతానం కమిటీ సిఫార్సులు ఆధారంగా కేంద్ర ప్రభుత్వం నేడు కొన్ని శాసన సంబంధమైన మార్పులను ఆమోదించింది.

వచ్చే పార్లమెంట్ సమావేశంలో ఇందుకు సంబంధించిన బిల్లుల ప్రతిపాదన జరుగుతుంది.

రాజకీయ స్థాయిలో అవినీతిని గురించి ప్రభుత్వం మరోపార్శ్వ [illegible]

జయప్రకాశ్ సభలో గలభా

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4 (పి.టి.ఐ.)

భారత-పాకిస్తాన్ సామరస్య సాధక సంఘం అధ్వర్యాన నేటి రాత్రి ఇక్కడ ఏర్పాటైన సభలో శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ప్రసంగించడానికి లేచినపుడు జనం నినాదాలుచేస్తూ, సభను భగ్నం చేసారు.

మైసూరుకుఆంధ్రనుండి బియ్యం సరఫరా

బెంగుళూరు, సెప్టెంబర్ 4 (పి.టి.ఐ.)

ఆంధ్రప్రదేశ్, మైసూరు రాష్ట్రానికి నెలకు 8 వేల టన్నుల వంతున బియ్యం సరఫరా చేస్తుంది.

ఇందుకు సంబంధించిన వ్యవహారాలన్నీ ప్రభుత్వ స్థాయిలో జరుగుతాయి. సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో ఇలా 8 వేల టన్నుల వంతున బియ్యం సరఫరా చేస్తారు.

రాబర్ట్ కెన్నెడి రాజీనామా

వాషింగటన్, సెప్టెంబర్ 4 (ఎ.పి)

అమెరికా అటార్నీ జనరల్ పదవికి రాబర్టు కెన్నెడీ నిన్న రాజీనామా చేశారు. ప్రెసిడెంట్ జాన్సన్ మంత్రి వర్గంలో సభ్యుడైనా రాజీనామా చేయడం ఇదే మొదటిసారి.

ప్రెసిడెంట్ జాన్సన్‌ను కలుసుకొన్న తర్వాత పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ శ్రీ కెన్నెడీ ఈ విషయం ప్రకటించారు.

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన ప్రెసిడెంట్ జాన్సన్ ఎన్నికలో పెద్ద మెజారిటీతో గెలవగలరని ఆశ్చర్యం చెప్పారు.

నెల్లూరు చెరువు కట్టకు 200 అడుగుల గండి

(ఆంధ్రభూమి విలేకరి)

నెల్లూరు, సెప్టెంబర్ 4

నెల్లూరు చెరువు కిందట ఇరిగేషన్ సౌకర్యాల అభివృద్ధి పథకం కింద కొత్తగా నిర్మించిన చెరువు కట్ట మరో 200 అడుగుల మేరకు ఈ నెల ఒకటవ తేదీ కూలి పోయింది.

మరింత దృఢంగా ఉండేటట్టు చెరువుకట్టను తిరిగి కట్టడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

కంపెనీల చట్టానికి సవరణలు

కేంద్రప్రభుత్వ నిర్ణయం. స్టాక్ ఎక్స్ఛేంజీలపై మరింత అదుపునకు యోచన

న్యూఢిల్లీ సెప్టెంబర్ 4 (పి.టి.ఐ.)

స్టాక్ ఎక్స్ఛేంజీలను అదుపులోఉంచడానికిగాను ఇతోధికాధికారాలను స్వీకరించాలని కేంద్రప్రభుత్వం యోచిస్తున్నది. స్టాక్ ఎక్స్ఛేంజీలలో అవాంఛనీయమైన జూదధోరణులను నివారించే ఉద్దేశంతోకూడా ప్రభుత్వం విస్తృతాధికారులను కోరుతున్నది.

వచ్చే శీతాకాలంలో అమెరికన్ నిపుణుల బృందం మన దేశంలోని వివిధ స్టాక్ ఎక్స్ఛేంజీలను సందర్శించిన తర్వాత, కంపెనీలో బోర్డు అధ్యక్షుడు శ్రీ ఆర్.సి. దత్తా అమెరికా, బ్రిటన్ దేశాలు సందర్శించి వచ్చిన తర్వాత ప్రభుత్వం ఎలాంటి అధికారాలు స్వీకరించాలనే విషయమై నిర్ణయాలు గైకొనడం జరుగుతుంది.

కంపెనీల చట్టం సవరణ

కంపెనీల చట్టాన్ని వివియ బోస్ కమిషన్ సిఫార్సులు ఆధారంగా సవరించాలని కేంద్రప్రభుత్వం నేడు నిశ్చయించినట్టు తెలియవచ్చింది. కంపెనీల అక్రమాలను, మోసాలను తగువిధంగా నివారించేటట్టు మరి కొన్ని మార్పులు సవరణలు చెయ్యాలని ప్రభుత్వం భావిస్తున్నది. కంపెనీల చట్టం ప్రకారం ఆయా సంస్థలు నిర్వర్తించవలసిన కార్యక్రమాల నియమావళిని సులభతరం చెయ్యాలనికూడా ప్రభుత్వం ఉద్దేశించింది.

పి. ఆనందరావు మరణం

సికిందరాబాద్, సెప్టెంబర్ 4

ఆనందభవన్ హోటల్ యాజమాని, తాజమహల్ గ్రూపు హోటల్స్ భాగస్వామి శ్రీ పి. ఆనందరావు నేటిరాత్రి 10-30 కి మారేడుపల్లిలోని తన నివాస గృహములో మరణించారు. ఆయన వయస్సు 55 సంవత్సరాలు. ఆయనకు గత కొద్ది రోజులనుండి అస్వస్థతిగా ఉంటోంది. ఆయనకు నలుగురు కుమార్తెలు, ఒక కుమారుడు. భార్య ఉన్నారు. అంత్యక్రియలు రేపు ఉదయం 10-30 కి జరుగుతాయి.

పంచాంగం

శనివారం
5-9-64

స్వస్తిశ్రీ శాంద్రమాన క్రోధినామ సంవత్సర శ్రావణ కృష్ణ చతుర్దశి ఉదయం గం. 11-55 నిల వరకు. తదుపరి అమావాస్య. మఖ రాత్రి గం. 10-19 నిల వరకు. తర్వాత పుబ్బ (పూర్వా ఫల్గుని)

ఉదయం ఏ కొత్తప్రయత్నములకూ మంచిదికాదు. ప్రభుత్వాది కారులతో, పెద్దలతో సంప్రదింపులు వాయిదా వేయుట మంచిది. స్పెక్యులేషన్, కోర్టు వ్యవహారాలు, ఆర్థిక విషయములో ప్రయత్నాలు పూర్తిగా ఈ దినమునకు మాను కొనుటయే యుక్తము. సాయంత్రం క్రీడారంగము నందునూ, ప్రయాణము లందునూ తగినంత జాగ్రత్త అవసరము.

వ్యాపారరంగము:- బంగారము, వెండియొక్క ధరల అత్యధిక వృద్ధిని సూచించును. నూనెలు, నూనెగింజల ధరలు తగ్గును. వ్రత్తి జనవరాలధరలు తగ్గును. స్టాకులు షేరులు మామూలు పరిస్థితులనే సూచించును.

ఆంధ్రభూమి

శనివారం, 5 సెప్టెంబర్ 1964

"ఆచార్య దేవో భవ"

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా పరిగణించి దేశవ్యాప్తంగాఉత్సవం జరపడంలో ఔచిత్యం లేకపోలేదు. ఉపాధ్యాయుడిగా వృత్తిజీవితం ప్రారంభించిన డాక్టర్ రాధాకృష్ణన్, తత్వశాస్త్రవేత్తగా,ఆచార్యుడుగా, భారతీయ దార్శనిక భాష్యకారుడిగా అంతర్జాతీయ ఖ్యాతినీ మన్ననలూ అందుకున్నారు.ఉపాధ్యాయ వృత్తి పట్ల ఆయనకు ప్రత్యేకాభిమానం ఉండడం, దానిని అభివ్యక్తంచేసి ఆ వృత్తిలో ఉన్న వారికి ఊరట నిచ్చే కొన్ని కార్యక్రమాలను లాంఛనంగా ఏర్పాటు చేయించటం, సంతోషించదగినదే.ఒక తత్వశాస్త్రాచార్యుడు కేవలం తన అసాధారణ ప్రతిభ వల్ల ఖండాంతరాల నుండి సిరాజనా ందుకుని తనకూ తన దేశానికీ ప్రతిష్ఠను సముపార్జించడం సామాన్యమైన విజయంకాదు. రాజకీయాలతో నిమిత్తం లేకండానే, తన మహోన్నత వ్యక్తిత్వం వల్ల స్వదేశానికి రాజ్యాధినేత కావడం మరీ అపూర్వం.

"ఆచార్యదేవో భవ"అనే నమో వాకం ఆర్ష సంప్రదాయం. ఈ శతాబ్దంలో ఆ సంప్రదాయం క్రమక్రమంగా జలమైపోయింది.స్వాతంత్ర్యం వచ్చాక పూర్తిగా హరించిపోయింది. ఒక గురుదేవుడిని రాజ్యాధినేత చేసి గౌరవించిన పాలకవర్గమే సమాజంలో ఉపాధ్యాయులకు సముచితస్థానం, సముచిత ప్రతిఫలం యివ్వకండా చిన్నచూపు చూస్తున్నది.కాంగ్రెస్ పార్టీ ప్రత్యేకత అటువంటి విరుద్ధ ప్రవర్తనలోనే ఉంది. నోటిమీద చిరునవ్వు, నొసటతో వెక్కిరింపు:ఆ పద్ధతిని కాంగ్రెస్ పాలకవర్గం ఒక లలితకళగా రూపొందించి సాధనచేసి అందులో పరిపూర్ణత సాధించింది.

అందుకనే యథావిధిగా "దినోత్సవాలు" "వారోత్సవాలు" సమృద్ధిగా జరుపుతూంటారు. "ఈగల నిర్మూలన వారం" నుండి "గురుపూజ" దినోత్సవం వరకూ మనకు రకరకాల ఉత్సవాలు వస్తూ పోతూంటాయి.అంతా లాంఛనం; అందులో చిత్తశుద్ధి పాలు అవగింజంత ఉండదు.వేదికలపైన ఉపన్యాసాలు ఫెళఫెళా నిప్పిస్తాయి. ఆచరణలో మాత్రం ఉపాధ్యాయుల జీవితాలు, సుఖదుఃఖాలు సమితి ప్రెసిడెంట్ల గుప్పెటలోనూ, పరిషత్తు వైస్ చైర్మన్ గుప్పెటలోనూ ఉంటాయి. "గురుదేవుడు" శుద్ధ "బడి పంతులుగా"మారిపోయి అధికారుల దాక్షిణ్యానికి అర్రులు చాస్తూంటాడు.

ప్రాథమిక స్థాయి నుండి యూనివర్శిటీ స్థాయి వరకూ విద్యారంగం లోపభూయిష్ఠంగా ఉందని విషయజ్ఞులతోపాటు పాలకవర్గం పెద్దలు కూడా తరుచు నిట్టూరుస్తూంటారు. ఈదుస్థితి ఒక్క రోజులో రాలేదు. పదిహేడు దీర్ఘసంవత్సరాలపాటు కాంగ్రెస్ పాలకవర్గం ఎంతో శ్రమపడి యీ దుస్థితిని సాధించగల్గింది. గారాబుకుర్రవాడు యింట్లో గడియారాన్ని సరదా పుట్టినప్పుడల్లా తీసి మరలూ భాగాలూ ఊడదీసి మళ్ళీ అడ్డదిడ్డంగా బిగించి గడియారాన్ని పాడు చేసినట్లు పాలకవర్గం విద్యారంగాన్ని తనకు తోచినప్పుడల్లా సంస్కరించి చివరకు దాని రూపురేఖ నేమార్చేసింది.

ఫలితం? విద్యాప్రమాణాలు ఘోరంగా పడిపోయాయి. పట్టభద్రుడు కూడా పట్టుమని పది వాక్యాలు తప్పులు,లేకండా వ్రాయలేడు; సుశిక్షితమైన మేధస్సుతో ఏదీ ఆలోచించలేడు. ఉపాధ్యాయులకే సరియైన విద్యలేదు. నిజమైన విద్యావంతుడికి ఆదరణలేదు. స్కూళ్లు పెరిగిపోయాయి. విద్యార్థుల సంఖ్య విపరీతంగా పెరిగింది. ఉపాధ్యాయులలో అసంతృప్తి పెరిగింది. రాజకీయనేతల జోక్యం పెరిగింది. అడుగడుగునా అధికారతృష్ణ పెరిగింది.కులతత్వాలు ఉద్వేపాలు, రాజకీయాలు పెరిగాయి. ఇన్నింటి మధ్య విద్యాప్రమాణాలకు తావెక్కడిది? అంచేత అవిమాత్రం చప్పగా హరించిపోయాయి. కాలేజీస్థాయికి లోపున ఉపాధ్యాయవృత్తిలో సరియైన జీవనభృతి దొరకడంలేదు. అంచేత ప్రతిభ ఉన్నవారు గత్యంతరం లేకపోతే తప్ప ఆ వృత్తిలోకి వెళ్ళరు. అదీ స్థితి.

విద్యారంగం నిర్దుష్టంగా వుంటే తప్ప దేశం ముందుకు పోవడం సాధ్యంకాదు, ప్రగతి కంతటికీ విద్యారంగం పునాది.అది దెబ్బతిన్నాడు దేశ భవిష్యత్తే దెబ్బతింటుంది. పాలకవర్గానికి ఆ సంగతి తెలియదా?అగ్రనాయకులకు తెలుసు; తెలిసినా ఏమీచెయ్యలేకపోతున్నారు. ఉండుండి కమిటీలు వేసి నివేదికలు తయారు చేయిస్తారు. ఏడాది కొకసారి "ఉపాధ్యాయ దినోత్సవం" జరిపిస్తూంటారు. ఇదీ పరిస్థితి. మొత్తం సమాజ జీవితమే అల్లకల్లోలంగాఉంది. కూలంకషమైన మార్పు వచ్చిననాడు విద్యారంగంలో కూడా కాంతిరేఖ వికసిస్తుంది. ఆ సుసమయంకోసం ఎదురు చూద్దాము.

అగ్గనూర్ విద్యార్థి సంఘం ఎన్నిక

అగ్గనూర్, సెప్టెంబర్ 3

కాండూరు తాలూకాలోని అగ్గనూర్ జిల్లాపరిషద్ మాధ్యమిక పాఠశాల విద్యార్థి సంఘానికి ప్రధానోపాధ్యాయుల అధ్యక్షతలో 1964-65 ఎన్నికలు జరిగినవి అధ్యక్షుడుగ వెంకటయ్య (7వ తరగతి) ఉపాధ్యక్షుడుగా రంగారెడ్డి (7వ తరగతి) కార్యదర్శి వీరణ్ణ (7వ తరగతి)సహాయకార్యదర్శి శివశంకర్ (7వ తరగతి) కోశాధిపతి మొగులప్ప (6వ తరగతి) సహాయకోశాధిపతిగా అనంతమ్మ (7వ తరగతి) సభ్యులుగా జ్ఞానమ్మ, కె. రాంరెడ్డి, కె. నారాయణ, విద్యాసాగర్, వీరణ్ణ మొదలగువారు ఎన్నికైనారు.

ప్రజాస్వామ్యంలో పారిశ్రామిక శిక్షణ సంస్థల ప్రాధాన్యం

"అభ్యుదయానికి అవసరమైన సాధన సంపత్తులన్నింటిలోనూ, ప్రస్తుత కాలంలో అతి ప్రాథమికమైనది సుశిక్షిత జనశక్తి." అని చాటి మన తృతీయ పంచవర్ష ప్రణాళికా కర్తలు, ఆర్థికాభివృద్ధి కృషిలో శిక్షణ పొందిన మనుష్య శక్తికగల అద్వితీయమైన ప్రాముఖ్యతను నొక్కి వక్కాణించారు. శాస్త్రవిజ్ఞానం, సాంకేతికతలో ప్రగతిని అభివృద్ధి జెందడంతో, పారిశ్రామిక, ఆర్థిక రంగాలు విస్తృతి పొందడంతో సుశిక్షితులైన, నిపుణులైన అనేకమంది ఉద్యోగుల అవసరం ఏర్పడింది. మన ఆర్థిక రంగం మరింతగా విస్తృతమవుతుంది కాబట్టి-ఇది తత్ఫలంగనుక చతుర్థ ప్రణాళిక మరియు ఆ తరువాత ప్రణాళికా కాలాలలో ఉన్నత శిక్షణ ప్రత్యేక శిక్షణ పొందిన వ్యక్తులు, శాస్త్రీయంగా తర్ఫీదు పొందిన పనివారల అవసరం తప్పనిసరిగా పెరుగుతుంది.తత్ఫలితంగా దేశాన్ని ఎదుర్కొనగల సాంకేతిక నిబ్బంది కొరత సమస్యను పరిష్కరించడానికి పటిష్ఠమైన మార్గాలు అవలంబించవలసి వుంటుంది.

అఖిలభారత స్థాయిలో మొదటి ప్రణాళికలోకంటే రెండవ, మూడవ ప్రణాళికలలో సాంకేతిక నిబ్బంది సమస్య అధికంగా ఎదుర్కొన్నది. ప్రణాళిక సంఘంవారి ప్రస్తుతఅంచనాలనుబట్టి మూడవ ప్రణాళికలో మరో 61,000 మంది ఇంజనీరింగ్ పట్టభద్రుల అవసరం వుంటుంది. రెండవ ప్రణాళికలో సుమారు 29,000 మంది ఇంజనీరింగు పట్టభద్రులు అవసరం కలిగింది. తృతీయ ప్రణాళికలో ఇంజనీరింగు. టెక్నాలజీలో డిప్లొమాగల సుమారు 100,000 మంది వ్యక్తులు అదనంగా అవసరమవుతారు. కాగా రెండవ ప్రణాళికలో ఈ డిప్లొమాలుగల దాదాపు 56,000 మంది అవసరమయ్యారు. తృతీయ పంచవర్ష ప్రణాళికలో వృత్తి పనివారల అవసరం దాదాపు 1.8 మిలియన్ల మేరకు వుంటుంది. వీరిలో సుమారు 810,000 మంది ఇంజనీరింగు వృత్తులలోనూ, తక్కినవారు ఇంజనీరింగేతర వృత్తులలోనూ అవసరమవుతారు.

అభివృద్ధి కార్యక్రమాల భావివరళిని ద్యోతకం చేయడానికై అప్లైడ్ ఎకనమిక్స్ రిసెర్చ్ జాతీయ మండలి నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ సాంకేతిక ఆర్థిక పరిస్థితుల పరిశీలన, ఆంధ్రప్రదేశ్‌లో 1961వ సంవత్సరం నుంచి 1971వ సంవత్సరం వరకు గడిచే ఒక దశాబ్ద కాలంలో వుండగల సాంకేతికోద్యోగుల అవసరాలకు సంబంధించి కొన్ని ముఖ్య సిఫారుసులు గావించింది. నివేదికలో పేర్కొన్న కార్యక్రమాలను అమలు పరచడంలో ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ శక్తి సంపద 45 శాతానికి పెరుగుతుందని జాతీయ మండలి అంచనా. అన్ని ఆర్థిక రంగాలలోనూ ప్రతిపాదిత అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడానికి నిపుణతగల సాంకేతికోద్యోగులు అధిక సంఖ్యలో లభ్యమైనప్పుడే ఈ పెరుగుదల వల్ల ప్రయోజనముంటుందని కూడా నివేదికలో పేర్కొనబడింది. 1961వ సంవత్సరం నుంచి 1971వ సంవత్సరం వరకు గల పదిఏండ్లలో పరిశ్రమలు, గనులలో పని చేయడానికి అవసరమైన సుమారు 80 శాతంఅదనపుపనివారలుఅంటే 242,000 మంది పనివారలునిపుణతగలవారో లేదా పాక్షికంగా నిపుణత గలవారో అయి వుండాలని నివేదిక అంచనా. ఈ ప్రతిపదికపై 1961-71వ సంవత్సరాలలో నిపుణతగల, పాక్షికంగా నిపుణతగల 70,000మంది పనివారలకు శిక్షణ గరపవలసి వుంటుంది. వీరిలో సుమారుమి 15 శాతం మంది లేదా 11,000 మంది ఇంజనీర్లు, డిప్లొమా హోల్డర్లు వుండాలి.

రాష్ట్రంలో సాంకేతిక శిక్షణా పథకాలను రూపొందించినపుడు సాంకేతిక నిబ్బందిపై పెరుగుతున్న అవసరాల సమగ్ర పరిస్థితిని దృష్టిలో పెట్టుకోవడం జరిగింది. రాష్ట్రంలో సత్వర పారిశ్రామికీకరణను సాధించడానికి తృతీయ ప్రణాళికలో అధిక ప్రాముఖ్యం ఇవ్వబడినందున ఆంధ్రప్రదేశ్‌లోని పారిశ్రామిక శిక్షణా సంస్థలో వృత్తి పనివారల శిక్షణ పథకాల క్రింద సాంకేతిక నిబ్బందికి శిక్షణ గరపే కార్యక్రమానికి హెచ్చు ప్రాధాన్యత లభింపజేయబడింది.

ఇక్కడ ఒకసారి యీ పారిశ్రామిక శిక్షణ కేంద్రాల ఆరంభాన్ని గురించి చర్చించడం అవసరం అనుకుంటాను. ద్వితీయ ప్రపంచ సంగ్రామం సందర్భంలో రక్షణ సామగ్రిని ఉత్పత్తి చేసే పరిశ్రమలలో నిపుణతగల పనివారూ కొద్దిపాటి నిపుణతగలపనివారూ కొరత పడిన సందర్భంలో "యుద్ధ సాంకేతిక శిక్షణ పథకం" అనే పేరున దేశవ్యాప్తంగా ఒక సమగ్ర శిక్షణపథకాన్ని భారత ప్రభుత్వం 1940లో ప్రారంభించింది. ఈ పథకం ఆరేళ్ళకు పైగా అమలులో వుంది. యుద్ధానంతరం ఈ పథకం క్రిందగల కేంద్రాలలో అధిక భాగం మాజీసైనికుల శిక్షణ నిమిత్తం ఉపయోగించబడ్డాయి.యుద్ధానంతరం పునరావాస కార్యక్రమాలుపూర్తయింతరువాత ఈ కేంద్రాలను పారిశ్రామిక శిక్షణ సంస్థలుగా మార్చుచేస్తూ వృత్తి పని వారి శిక్షణపథకాలు రూపొందింపబడ్డాయి. ఇవి కేంద్ర ప్రభుత్వ కార్మిక, ఉపాధికల్పన మంత్రిత్వశాఖ తాలూకు ఉపాధికల్పన, శిక్షణ డైరెక్టరేటు జనరల్ ఆధ్వర్యంలో వుండేవి.

> సంగారెడ్డిలో పారిశ్రామిక శిక్షణ సంస్థ శాశ్వత భవనాన్ని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి నేడు శంకుస్థాపన జరుపనున్నారు, ఆ సందర్భంగా, పారిశ్రామిక సంస్థలకార్యకలాపాలను గురించి తెలియజేసే ఈ వ్యాసం ప్రచురిస్తున్నాము, సం.

పరిశ్రమలలో అవసరమైన వివిధ వృత్తులకు సంబంధించిన రంగాలలో నిపుణులైన పనివారలను నిత్యం తయారుచేస్తూ వుండడం, క్రమబద్ధమైన శిక్షణను పనివారలకు యివ్వడం ద్వారా పారిశ్రామికోత్పత్తి పరిమాణాన్ని, రకాన్నీ మెరుగుపరచడం, చదువుకున్న వారికి తగిన పారిశ్రామికోద్యోగార్హతలను కల్పించి వారిలో నిరుద్యోగాన్ని తొలగించడం — యిదీ ఈసంస్థల ముఖ్యాశయాలు.

ఈ సంస్థల పరిపాలనా నిర్వహణ బాధ్యతలు కేంద్రప్రభుత్వ కార్మిక ఉపాధికల్పనల మంత్రిత్వశాఖ నుండి

శ్రీ బి. వి. గురుమూర్తి

రాష్ట్ర సమాచార, రవాణా, కార్మిక శాఖల మంత్రి

ఆయా రాష్ట్రప్రభుత్వాలకు 1959 నవంబరులో అప్పగించడం జరిగింది. ఈ అప్పగింపు అనంతరం కూడా ఈ వృత్తిపనివారి శిక్షణ పథకాలకయ్యే ఖర్చులను కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు 60:40 శాతం నిష్పత్తిలోపున భరిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఈ సంస్థలు 1964 జనవరి 1వ తేదీవరకు కూడా సాంకేతిక విద్యాశాఖ ఆధ్వర్యం క్రింద వుండేవి. ఉపాధి కల్పన, శిక్షణలమధ్య యితోధిక సమన్వయాన్ని సాధించే ఉద్దేశ్యంతో ఆ తరువాతనుండి వీటిని ఉపాధి కల్పన, శిక్షణశాఖకు అప్పగించడం జరిగింది.

పంచవర్ష ప్రణాళికల క్రింద రాష్ట్రంలో పారిశ్రామిక శిక్షణ సంస్థల విస్తృతీకరణ చాలా ఆశాజనకంగాఉంది తొలి పంచవర్ష ప్రణాళికాంతం నాటికి మొత్తం 688 సీట్లతో అయిదు పారిశ్రామిక శిక్షణ సంస్థలు వుండేవి. ద్వితీయ పంచవర్ష ప్రణాళికాంతం నాటికి ఆంధ్రప్రదేశ్‌లోని పారిశ్రామిక సంస్థల సంఖ్య 10కి పెరిగింది.వాటిలో మొత్తం సీట్లు 3,528 ఈ నాడు ఇంజనీరింగు, ఇంజనీరింగేతర వృత్తులలో మొత్తం 19 శిక్షణ సంస్థలు వున్నాయి. వీటిలో సీట్ల సంఖ్య 9,864 తృతీయ ప్రణాళికాంతానికి 7,892 సీట్లతో 21 సంస్థలు వుంటాయి. చతుర్థ పంచవర్ష ప్రణాళికాలంలో ఈ సీట్లసంఖ్య యిరవయి మించు రెట్టంపు చేయడం జరుగుతుంది తృతీయ ప్రణాళిక క్రింద వృత్తి పనివారల శిక్షణ పథకాలను అమలు పరచడానికై మొత్తం రూ. 191.67లక్షలు హెచ్చించడం జరుగుతున్నది.

ఆంధ్ర ప్రాంతంలో యిప్పుడు అనంతపురం, నెల్లూరు, కాకినాడ విజయవాడ, విశాఖపట్నం, తెనాలి, ఏలూరు, బొబ్బిలి, ధోన్, చిత్తూరు, మచిలీపట్టణాలలో పారిశ్రామిక శిక్షణ సంస్థలు పనిచేస్తున్నాయి. తెలంగాణా ప్రాంతంలో హైదరాబాదులో రెండు నిజామాబాదు, వరంగల్లు,కొత్తగూడెం నల్లగొండ, పెద్దపల్లి సంగారెడ్డిలలో ఒక్కొక్కటి పనిచేస్తున్నాయి.

ప్రతిసంస్థ, ఆ ప్రాంతపు అవసరాల నమనరించి దిగువపేర్కొన్న వృత్తులలో కొన్నింటిలో శిక్షణ ఇస్తుంది. డ్రాఫ్ట్స్‌మన్ (సివిల్), డ్రాఫ్ట్స్‌మన్ (మెకానిక్),ఎలక్ట్రీషియన్, మెకానిక్ (ఇన్‌స్ట్రుమెంట్స్), మెకానిక్ (రేడియో), కమ్మరివని, వడ్రంగం, ఎలక్ట్రోప్లేటర్, ఫిట్టర్, లైన్‌మెన్, వైర్‌మన్, మెకానిస్ట్, మెకానిక్ (ఐ.సి. ఇంజన్లు),మెకానిక్ (మోటారు) వెల్డర్, పాటర్న్ మేకర్, ప్లంబర్ షీట్ మెటల్‌వర్కర్, టర్నర్ వెల్డన్ ఎలక్ట్రిక్, గ్యాస్ ఇంతేగాక కుట్టుపని, అల్లికంపని, పేముపని, సూట్ కేసులు తయారుచేయడం వంటి ఇంజనీరింగేతర వృత్తులలోకూడా శిక్షణఇస్తారు,

ఉత్పత్తి శక్తి

రెండు సంవత్సరాలక్రితం జరిగిన చైనా దురాక్రమణ ఫలితంగా దేశం అత్యవసర పరిస్థితిని యెదుర్కొంటున్నది. యీ సవాలును ఎదుర్కొనడానికి వీలుగా, మన రక్షణశక్తిని దృష్టిలో ఉంచుకుని, ఆర్థిక రంగాలన్నింటిలోను ప్రత్యేకంగా రక్షణ ఉత్పత్తులు, పరిశ్రమలు, వ్యవసాయ రంగాలలో రాత్రింబవళ్లు కృషిచేసి దేశ ఉత్పత్తిశక్తిని ఇతోధికం చేయాల్సిఉంది. అత్యవసర పరిస్థితి అవసరాలను అదుకొనడానికి మాత్రమేగాక మన ప్రజాస్వామ్య జీవిత మార్గాన్ని పెంపొందించే కృషిలో నిమగ్నమై ఉన్న మన అనేక పెద్దతరహా పారిశ్రామిక సంస్థలను నిర్వహించడానికి అవసరమైన ఉత్సాహవంతులైన నేర్పుగల యువతీ యువకులను నిరంతరం తయారు చేయడంలో వృత్తిపనివారల శిక్షణ పథకం అధ్యర్యం లోపలేయూ పారిశ్రామిక శిక్షణా సంస్థలు నిస్సందేహంగా చెప్పుకోదగిన ప్రత్యేక కృషిచేస్తుంది. యీ దృష్ట్యా ఆలోచిస్తే భవిష్యత్ భారత దేశాన్ని ప్రేమిస్తూ పటిష్టవంతం చేసి అగ్రస్థానంలో ఉంచడానికి కృషిచేసే దేశ యువకులను తయారు చేస్తున్న యీ పారిశ్రామిక శిక్షణ సంస్థలను ప్రజాస్వామ్య ఆయుధాగారాలుగా అభివర్ణించవచ్చు.

91 మంది టీచర్లకు జాతీయ బహుమతులు

రాష్ట్రంలో ఏడుగురికి లభ్యం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4

ఈసంవత్సరపు జాతీయ బహుమతుల నిమిత్తం ఎన్నిక అయిన 91మంది ఉపాధ్యాయులపేర్లను భారతప్రభుత్వం నేడు ప్రకటించింది. వీరిలో 47 గురు ప్రాథమిక పాఠశాలోపాధ్యాయులు. మిగతా 44గురు సెకండరీ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు. ప్రశంసనీయమైన సేవ చేసినందుకుపరిగణనగా ఉపాధ్యాయులకు ఇలా ఏటా జాతీయ బహుమతులు ఇవ్వడం జరుగుతోంది. న్యూఢిల్లీలో త్వరలో ఏర్పాటుకానున్న బహుమతి ప్రదానోత్సవంలో వీరికి ఒక్కొక్కరికి ప్రశంసా పత్రంతో పాటు రూ 500ల నగదు బహుమానం కూడా ఇస్తారు.

1958-59లో ఈ పథకం ప్రారంభింపబడినప్పటినుండి 1963-64 వరకు మొత్తం 429 మంది ఉపాధ్యాయులకు (229 మంది ప్రాథమిక పాఠశాలో పాధ్యాయులు 200 మంది సెకండరీ పాఠశాలోపాధ్యాయులు) జాతీయ బహుమతులు లభించాయి.

1964-65లో ఇలా జాతీయ బహుమతుల నిమిత్తం ఎన్నిక అయినవారిలో ఈ క్రిందివారుకూడా ఉన్నారు; ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక పాఠశాలలకుచెందిన ఉపాధ్యాయులు: శ్రీ జి. సూర్యనారాయణరావు (విజయనగరం) శ్రీమైనా. శ్యామరావు (ఏరూరు-కర్నూలు జిల్లా) శ్రీ వేమూరి వెంకటరమణయ్య (పాలకోడూరు - భీమవరం తాలూకా) శ్రీ దరిబి పార్వతీశ్వరరావు (కొత్తిన-గారాపాటి జిల్లా) శ్రీ మహమ్మద్ ఇబ్రహీం (ఆలంపురా-హైదరాబాదు).

సెకండరీ పాఠశాలోపాధ్యాయులు: శ్రీ కె. రాజబాపయ్య (సంగం జాగర్లమూడి - గుంటూరు జిల్లా) శ్రీ పి. రామయ్య చౌదరి (మదనపల్లి).

నిజాంపురం ఉన్నత పాఠశాల విద్యార్థి సంఘ ఎన్నికలు

నిజాంపురం, సెప్టెంబర్ 2

నిజాంపురం ఉన్నత పాఠశాల విద్యార్థిసంఘం ఎన్నికలు ఆగస్టు 26న జరిగినాయి. ఈ దిగువ పేర్కొనినవారు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు:

అధ్యక్షుడు: డి. పాబుద్దీన్, ఉపాధ్యక్షుడు: ఎన్. నాగరాజు, కార్యదర్శి: పి. రాజమల్లారెడ్డి, సంయుక్త కార్యదర్శి: ఎ. నారాయణ, ఇతర సభ్యులు: ఎం. సంగయ్య, ఎం. నర్సిములు ఫయాజ్‌అలీ, జి. అంజయ్య.

భిక్కనూరులో అక్రమ నిల్వల పట్టివేత

భిక్కనూరు, సెప్టెంబరు 2

ఈ నెల 27 రాత్రి బూర్ల చిన్న పాపయ్య ఇంట్లోనుండి 64 బస్తాలవడ్లు లారీలో చేగుంటలోని రైస్ మిల్లుకు తీసుకొని పోయేసమయంలో అంగడి బజారు పౌరసరఫరాల పోలీస్ హెడ్ కానిస్టేబుల్ శ్రీ షేఖ్ మహమ్మద్. కానిస్టేబుల్ శ్రీ వెంకటరాములు ఆ లారీని స్వాధీనపరచుకొన్నారు.

మరుసటిరోజు బీబీపేట సబ్‌ఇన్స్పెక్టర్ శ్రీ జాన్ రాజ్ సివిల్‌సప్లై ఆఫీసర్ శ్రీ మహమ్మద్ యాఖుబ్‌అలీ పై వ్యక్తి ఇంటిని సోదాచేసి 114 బస్తాల వడ్లు స్వాధీనపరచుకున్నారు.

వ్యక్తి ఇంటిప్రక్కనున్న మరొక వ్యక్తి మైపతిరామయ్య ఇంట్లోనుండి కూడా కొన్ని బియ్యంబస్తాలు స్వాధీనపరచుకొన్నట్టు తెలుస్తున్నది. భిక్కనూరు స్టేషన్ వద్దగల నాగరాజ్ రైస్ మిల్లులో 64 బియ్యంబస్తాలు స్వాధీనపరచుకున్నారు.

ఇక్కడ ప్రజలకు బియ్యంలభించడంలేదు. ప్రభుత్వం ఒకవౌచీడిపో ఏర్పాటు చేయ నిశ్చయించింది. కాని ఇంతవరకు తెరువడం మాత్రం జరుగలేదు. (స్వం)

ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ప్రధానమంత్రి సందేశం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4

సెప్టెంబరు 5వ తేదీన జరిగే ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా భారత ప్రధాన మంత్రి దిగువ సందేశం ఇచ్చారు.

"ప్రాచీన భారతీయ సంస్కృతిలో ఉపాధ్యాయునికి ఉన్నత గౌరవ స్థానం లభించింది. ఇప్పుడు అజ్ఞానం, నిరక్షరాస్యతల నిర్మూలనకు జరుగుతున్న పోరాటంలో ఆయన గురుతరపాత్ర వహిస్తున్నాడు. అందుచేత సమాజం ఆయన పట్ల బాగా ఆదరాభిమానాలు ప్రదర్శించాలి. దురదృష్టవశాత్తు కొన్ని సందర్భాలు క్రితం వరకు మనదేశంలో పాఠశాల ఉపాధ్యాయుల ఆర్థిక సాంఘిక పరిస్థితులు సరిగా లేవు. స్వాతంత్ర్యం లభించిన పిమ్మట ఉపాధ్యాయుల జీతపు స్కేళ్ళనూ, ఉద్యోగ నిబంధనలనూ మెరుగుపరచటానికి జాతీయ ప్రభుత్వం అనేక పథకాలను ప్రారంభించింది.కాని ఆర్థిక పరిమితుల వల్ల ఈ విషయంలో ఆశించినంత విజయం సాధించబడలేదు. ఉపాధ్యాయుల సంక్షేమానికై అనుబంధ సాధనంగా వదాన్యుల విరాళాలను సమీకరించడానికి నిశ్చయించబడింది. దీని ఫలితంగా జాతీయఉపాధ్యాయ సంక్షేమ సంస్థ నెలకొల్పబడింది.

"వారికి అలవికాని పరిస్థితుల కారణంగా ఆర్థిక ఇబ్బందులకు లోనై ఉన్న ఉపాధ్యాయులకు వారికై ఆధారపడి ఉన్న వారికి ఆర్థిక సహాయం చేయడం గణనీయమైన అసాధారణ సేవచేసినికైలెర్ అయి ఎంపికైన నలుగురు ఉపాధ్యాయులకుతగినమొత్తాలను గ్రాంటుగాఇవ్వడం వంటి యీ సంస్థ ఆశయాలు ప్రశంసనీయమైనవి. యీ సంస్థను నెలకొల్పి నప్పటినుంచి ప్రజలు అందజేస్తున్న సహాయసహకారాలు ఎంతో ప్రోత్సాహకరంగా ఉన్నాయి. అయితే యీసంస్థ నిర్దేశించిన ఆశయాలను సాధించడానికి ముందు జరగాల్సిన పని ఎంతో ఉంది. యీసంస్థ సేకరించిన మొత్తాలను జాతీయరక్షణ నిధుల్లో మదింపు చేసి తద్వారా విదేశ దురాక్రమణను ఎదుర్కొనడానికి జరిగే జాతి సన్నద్ధత కృషిలో పాల్గొనడం శ్లాఘనీయమైన విషయమని నేను యీ సందర్భంలో పేర్కొనదలచాను.

"ఒకప్పటి ఆదర్శ ఉపాధ్యాయుడు, భారతమాత ప్రముఖ పుత్రుడు. మన అధ్యక్షులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినోత్సవం అయిన సెప్టెంబర్ 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవం జరపడం ఎంతో సమంజసమైనది. యీసందర్భంగా సాహృదయ పూర్వకశుభాకాంక్షలు అందజేస్తూ ఆ రోజు జాతీయ ఉపాధ్యాయ సంక్షేమ సంస్థకు ప్రతిలక్షరూపాయలు ఉపాధారంగా విరాళాలు ఇస్తారని ఆశిస్తున్నాను.

ఇందిరాగాంధీ సందేశం

మన విద్యల శ్రేయస్సుకోసం, సంఘ ప్రయోజనాలకోసం మనం అధ్యాపకుల సాంఘిక, ఆర్థిక అంతస్థును పెంచటం అవసరమని, రేడియో, సమాచారశాఖ మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ, అధ్యాపకుల దినోత్సవాల సందర్భంగా యిచ్చిన సందేశంలో చెప్పారు.

మన రాష్ట్రపతి డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ జన్మదినోత్సవంనాడు అంటే సెప్టెంబర్ 5న అధ్యాపకుల దినోత్సవాన్ని జరపటంలో ప్రత్యేక ప్రాముఖ్యముంది. విద్యాబోధనా వృత్తికి ఈ ఉత్సవాలు తగిన గౌరవ ప్రపత్తులను సమకూర్చగలవు. మన రాష్ట్రపతి గొప్ప విద్యావేత్త, ప్రపంచ ఖ్యాతి గడించిన వేదాంతి. నిరక్షరాస్యతనూ అజ్ఞానాన్నీ నిర్మూలించటానికి కృషిచేసిన మహాపురుషుడు కావటం ఆనందించవలసిన విషయం. గర్వంపడగిన అంశం.

అధ్యాపకుడు లేదా గురువు,గొప్ప విషయాలను పాధించిన విజ్ఞానినిధి కావటంతో, మన సంస్కృతిలో ఆయనకు ఎప్పుడూ ప్రత్యేకస్థానం ఇవ్వబడింది, విద్యాధ్యయనం అన్నది చేడుకకోసం జరిగేదిగా కాకుండా, పాటి తత్వంతో నిండివుండి అతివేగంగా అభివృద్ధిచెందుతున్న సంఘంలో మన మనుగడకు అవసరమైందిగా తయారైన ఈ సమయంలో, అధ్యాపకుని పరిస్థితి దిగజారిపోవడం విషాదకరమైన విషయం.

మనవిద్యల శ్రేయస్సుకోసం, సంఘ ప్రయోజనాలకోసం మనం, అధ్యాపకుల సాంఘిక, ఆర్థిక అంతస్థులను పెంచడం అవసరం, అధ్యాపకునినుండి ఆశించబడుతున్న ఆదర్శాలకు అనుగుణంగా నడుచుకోవలసిన బాధ్యత అధ్యాపకునిమీద వుంది. అలా జరగనపుడు ఆయన విద్యార్థుల నుంచీ, సంఘాన్నుంచీ గౌరవం పొందలేకపోతాడు,

ఇది మనందరికీసంబంధించినవిషయం కాబట్టి, అధ్యాపకుల సంక్షేమానికి పాటుపడే జాతీయ సమాఖ్య తాలూకు నిధులకు ప్రజలు ఉదారంగా విరాళాలివ్వగలరని ఆశిస్తున్నాను.

గుజరాత్ మంత్రివర్గంపై అవిశ్వాసతీర్మానంటీటుమి

అహమదాబాద్, సెప్టెంబర్ 3 (పిటిఐ)

బల్వంత్‌రాయ్ మెహతా మంత్రివర్గంపై ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది.

జనవాణి

ముఖ్యమంత్రి మౌనానికి అర్థం ఏమిటి?

ఆర్యా!

వారంరోజుల క్రితం "అన్నం మంత్రి శ్రీ బలరామిరెడ్డి గారు" మేలురకం బియ్యం కిలోలు. మధ్యరకం బియ్యం 3 కిలోలు, దొడ్డుబియ్యం 2 కిలోలు గోధుమలు కిలోలు యిస్తామని ప్రకటించారు. దాదాపు జంటనగరాలలో అన్ని రేషన్ షాపులలోనూ యేదోఒక రకం బియ్యం లేవనీ, మిగతావి తీసుకుంటే తీసుకోమని లేకుంటే పొమ్మని తరిమేస్తున్నారు. పక్కవర్తనభర్తనవేస్తే మంత్రిగారిని అడుగుమనే సమాధానం వస్తోంది. సంఘవిద్

స్వదేశానికి చాగ్లా తిరుగు ప్రయాణం

లండన్, సెప్టెంబర్ 4

ఇండియా విద్యాశాఖమంత్రి శ్రీ చాగ్లా ఇక్కడినుండి స్వదేశానికి బైల్దేరి వెళ్ళారు.

ప్రకటన

8-11-1963 వ తేదీన "ఆంధ్రభూమి"లో 4వ పేజి 1వ కాలంలో ప్రకటింపబడిన "వేమనశాదీ మరియు గ్రామ పరిశ్రమల సంఘము" మోదుకూరు యొక్క ముఖ్యోద్దేశములు ఈ క్రింది విధముగా చదవవలెను.

"ఖాదీ, గ్రామ పరిశ్రమలను అభివృద్ధి పరచి సర్వోదయ సమాజ స్థాపనకు కృషిచేయుట."

మోదుకూరు, డి/4-9-1964

ఇట్లు
ఎ.సాంబిరెడ్డి
ప్రెసిడెంటు.

(R-1340)

నోటీస్

హైదరాబాద్‌లోని రామ్‌నగర్ ప్రాంతంలో ఈ క్రింద పేర్కొన్న సరిహద్దుల లోపలఉన్న 1875 చదరపు గజాల స్థలంతోసహా 1-9-17 నెంబరు గృహాన్ని ప్రస్తుతం అక్కడే నివసిస్తున్న శ్రీమతి రాధాబాయ్ రంగనాథరావు వద్ద నుండి కొనుగోలు చేయడానికిగాను లొంబాయిలో మలబార్ హిల్ ప్రాంతంలోని రిట్జ్‌రోడ్డులో నివ్వూన్న శాశ్వతస్థితిగల శ్రీ గణపతిరాయ్ అయ్యరామ్‌దాస్ అగర్వాలా అనే మాక్లయింటు పైన పేర్కొన్న శ్రీమతి రాధాబాయ్ రంగనాథరావుతో ఒప్పందం కుదుర్చుకున్నారు. పైన పేర్కొన్న గృహానికి సరిహద్దులు, తూర్పుదిక్కున 30 అడుగుల, రోడ్డు జమిస్తాన్‌పూర్ ఇండస్ట్రియల్ లేబర్ కాలనీ, పడమరదిక్కున రామ్‌నగర్ నుండి ఇండస్ట్రియల్ పరిశ్రమకు వెళ్లే 30 అడుగుల రోడ్డు, దక్షిణదిక్కున శ్రీమతి పద్మావతిబాయ్‌కి చెందిన ఇల్లు, ఉత్తరదిక్కున శ్రీమతి మెర్రాజ్ ఫతీమాకు చెందిన ఖాళీస్థలం.

పైనపేర్కొన్న ఆస్తిపై తమకు హక్కు కలదనీ, లేదా ఆస్తి తమకు చెందినదని భావించేవారు ఈ నోటీసు ప్రకటించిన వారం రోజులలోగా క్రింది సంతకంచేసినవారికి తమ హక్కు గురించి వ్రాతపూర్వకంగా తెలియపరచాలి. లేని పక్షంలో ఈ ఆస్తిపై ఎవ్వరికి ఎటువంటి హక్కు లేదని భావించి, విక్రయం పూర్తిచేయడం జరుగుతుంది.

ఎం. సత్యనారాయణరెడ్డి,
అడ్వొకేట్.
బి 6/ఎఫ్ 4 విజ్ఞానపురి హైదరాబాద్-7
టెలిఫోన్ నెం. 34000.

(R-1333)

హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు ఫస్ట్ అడిషనల్ చీఫ్ జడ్జి కోర్టులో 1964 సం ఓ. పి నెం 176.

పి. అన్నపూర్ణమ్మ పిటిషనర్
మరియు
1. పి. శ్యామసుందరరావు
2. కె వసుంధర
3. ది హైదరాబాద్ కోఆపరేటివ్ ఎపెక్స్ బ్యాంక్ లిమిటెడ్
రెస్పాండెంట్లు

1955 సంవత్సరపు భారతీయ వారసత్వపు చటం X వ భాగం కింద వారసత్వపు సర్టిఫికెట్టు మంజూరు చేయడం గురించి

ఇందు మూలంగా సంబంధించిన వ్యక్తులందరికీ తెలియజేయునదేమనగా హైదరాబాద్ విద్యానగర్ అన్నపూర్ణా నివాసీలో నివసిస్తూ ఉండిన రెవెన్యూ బోర్డు రిటైర్డు అసిస్టెంట్ సెక్రెటరీ శ్రీ పి. మురళీధరరావు తం/పే. పి. నాగభూషణరావు, 1963 మే 30వ తేదిన మరణించారని, ఆయన పేర ట్రూప్ బజార్ లోగల హైదరాబాద్ కోఆపరేటివ్ ఎపెక్స్‌బ్యాంక్ లిమిటెడ్‌లో నిల్వఉన్న మొత్తాల విషయంలో తనకు వారసత్వపు సర్టిఫికెట్టు ఇవ్వవలసిందిగా గతించిన వ్యక్తి భార్యగా తెలుపుతూ శ్రీమతి అన్నపూర్ణమ్మ పిటిషన్ సమర్పించుకొన్నారు. 1964 సెప్టెంబర్ 18వ తేదీన 11 గంటలకు లేదా విచారణకు స్వీకరించబడిన తరువాత పిటిషన్ పైన కోర్టువారు విచారణ జరుపుతారు. పై పిటిషన్‌నువ్యతిరేకించే అన్ కిగలవారెవరైనా పైన పేర్కొన్న తేదీనాడు ఈ కోర్టులో హాజరు కావాలి.

పిటిషనర్‌కు నోటీసు అందజేయడానికి చిరునామా: శ్రీ యస్. కృష్ణా బి. యస్. సి. యల్. యల్.బి.అడ్వొకేట్, 589, ట్రూప్ బజార్ హైదరాబాద్.

నోటీసు అనుజ్ఞపై ప్రచురితము.

హైదరాబాద్,
8 సెప్టెంబర్ 1964.

సం/-యస్. కృష్ణా
అడ్వొకేట్,
హైదరాబాద్.

పి.పి

వాణిజ్య భూమి

ఆస్బెస్టాస్ సిమెంట్స్ వాటాలధర 10 రూపాయలు పెరుగుదల

హైదరాబాద్, సెప్టెంబర్ 4

నేడు హైదరాబాద్ స్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారం ఉత్సాహ పూరితంగా సాగి ఆస్ బెస్టాస్ సిమెంట్స్ కంపెనీ వాటాల ధర ఎన్నడూ కనీవినీ ఎరుగని పెరుగుదల చూపింది. అల్విన్ మెటల్ వాటాలలో కూడా కొన్ని పేరాలు జరిగాయి. ఆస్ బెస్టాస్ సిమెంట్స్ వాటాల ధర ఒక్క సారిగా 10 రూపాయలు పెరుగగా అల్విన్ మెటల్స్ వాటాల ధర 13 పైసలు పెరిగింది.

ముగింపు ధరలు
(సెప్టెంబరు 4)

అర్డినరీ వాటాలు:-ఆజమ్‌జాహి 47-00, డి.ఆర్. 78-00, సిర్ సిల్క్ 8-70, యం.యస్.కె 1-50, ఉస్మాన్‌సాహి 48-00, సూర్యలక్ష్మి 10-00, ఎమ్మిగనూర్ స్పిన్నింగు 50-00, సిర్పూర్ పేపర్ 12-87, కెమికల్ ఫార్మసూటికల్స్ 23-00, కెమికల్ ఫెర్టిలైజర్స్ 9-00, బయోకెమికల్ 3-61, రోలర్ ఫ్లోర్ 5-19, ఆస్బెస్టాస్ 22-00, పాటరీస్ 12-00, పణ్యాం సిమెంట్స్ 100-00, కస్ట్ స్టక్షన్ 36-00, మోకెడ్స్ ఇండియా 5-00, ఇండియన్ డెటొనేటర్స్ 109-50, తుంగభద్రా ఇండస్ట్రీస్ 9-50, అల్విన్ మెటల్స్ 12-25, వజీర్ సుల్తాన్ 34-00, నిజామ్‌సుగర్ 50-00.

ప్రిఫరెన్స్ వాటాలు :-

నిజామ్ సుగర్ 5 శాతం 19-75, నిజామ్ సుగర్ 4 శాతం 16-00, సిర్పూర్ పేపర్ 6 శాతం 95-00, సిర్ సిల్క్ 6 శాతం 125-00, వజీర్ సుల్తాన్ 7 శాతం 92-00, పణ్యం సిమెంట్స్ 9.8 శాతం 100-00, ఎమ్మిగనూర్ స్పిన్నింగు 9.8 శాతం 50-00, సూర్యలక్ష్మి 9-5 శాతం 10-00, ఎస్. ఎస్. రైల్వే 5 శాతం 220-00, ఎస్. ఎస్. రైల్వే 6 శాతం 224-00.

గవర్నమెంట్ సెక్యూరిటీలు :-

ఆంధ్ర ప్రదేశ్ రుణాలు 4 1/2 శాతం (1974) 98-50, 4 1/4 శాతం (1970) 97-00, 4 శాతం (1968) 97-00, (1971) 95-00, హైదరాబాద్ స్టేట్ రుణాలు 4 శాతం (1967) 97-00, (1969) 97-00, విద్యుచ్ఛక్తి బాండ్లు 4 1/4 శాతం (1970) 92-00.

యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా

బొంబాయి, సెప్టెంబరు 4

యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా నేడు జారీచేసిన యూనిట్ విడుదల రేటు 10-40 వద్ద యథాతథంగానే ఉంది. ఈ రేటు రేపటి రోజున (4-9-64) అమలులో ఉంటుంది.

కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజి

కలకత్తా, సెప్టెంబరు 4

ముగింపు ధరలు

క్లియర్డ్ సెక్యూరిటీలు:- బిర్లా 36-06, బురాకార్స్ 17-06; డన్‌లప్ రబ్బర్ 32-94; గెస్ట్‌కీన్ విలియమ్స్ 28-94; హిందూ మోటార్స్ 17-81; ఇండియన్ అల్యూమినియమ్ 32-12, ఇండియన్ కేబుల్ 34-75; టైపూర్ ఉద్యోగు 11-25; ఇండియన్ కాపర్ 3-47; ఇండియన్ బర్న్ 26-02; కె.కె. కాటన్ 11-25; కోలాం ఇండస్ట్రీస్ 27-06; ఓరియంటల్ పేపర్ 33-80; ఓరిస్సా సిమెంట్ 11-94; రోహ్‌టాస్ ఇండస్ట్రీస్ 11-00, షెల్ట్ యిల్ మెషినరీ 26-70.

షార్ట్ క్లియర్డ్ సెక్యూరిటీలు:-

8 శాతం రుణం (1966) 63-80; (1966-68) 98-35; (1970-75) 90-20, 4 శాతం రుణం (1969) 99-60, 4 శాతం మద్రాస్ రుణం (1967) 99-15.

బ్యాంకులు:-యునైటెడ్ (10 రూపాయలు) 7-69.

కాటన్ :- దన్‌బాద్ 27-50; ఎల్జిన్ 20-44; జగత్‌జిత్ 15-25.

జూట్:-సేంద్రీ 4-06; వెస్టర్న్ బెంగాల్ 9-53.

జవాబారు:-అలెగ్జాండ్రా 245-00; బర్నాగూర్ 225-00; చందాని 20-75; కెనియట్ 20-75; గ్యాంజెస్ 14-81; గౌరిపూర్ 22-00; న్యూసెంట్రల్ 11-12; యూనియన్ 148-00.

ఇంజనీరింగ్స్:- భారత్ బాల్ బేరింగ్స్ 11-74; భారతీయ ఎలెక్ట్రిక్ స్టీల్ 15-00; బిహారీ మెటల్ 12-94; టైర్ వేట్ 33-25; బర్న్ 280-00; బాల్మియా బర్న్ 11-31; ఇండియన్ స్టీల్ అండ్ వైర్ 31-50; ఇండస్ట్రియల్ కంట్రైనర్ 25-62; జయ్ 18-19; కె. కె. స్టీల్ 17-37; కుమర్ ధూబి 5-69; నేషనల్ బర్న్ 6-31; సకాన్ 8-69.

మిశ్రమజాబితా:- మెటల్ కార్పొరేషన్ 6-37; బాల్మియా 12-56; అల్కాలి 29-37; బెంగాల్ 10-00 కెమికల్స్ అండ్ ఫైబర్స్ 15-66 ఎయిర్ వేస్ ఇండియా 4-12; అల్యూమినియం కార్పొరేషన్ 12-87; ఏషియాటిక్ టిక్ 9-31; అసోసియేటెడ్ హోటల్స్ 9.25; అసోసియేటెడ్ స్యూటరీ 25 37; బరాకోర్ 21-00; బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్ 10-78; బ్రిటిష్ పెయింట్స్ 22-87; ఎలెక్ట్రిక్ కన్‌స్ట్రక్షన్ 13-75; ఇంగ్లిష్ ఎలెక్ట్రిక్ 15 06; ఫోర్ట్‌గ్లాస్ ఇండస్ట్రీస్ 272-00; గ్యాంజెస్ కోర్స్ 260-00; గుడ్‌ఇయర్ 23-12, హిందాల్కో అల్యూమినియమ్ 13 56; హిందూ డెవలప్‌మెంట్ 3-81; హిందూ గ్యాస్ 18-50; హిందూ స్టాండర్డ్ 15-87; ఇండియా కార్బన్ 13-75, ఇండియన్ రబ్బర్ 21-87; కె. కె. సింథెటిక్ 13-12; మాట్టన్ బర్న్ 26-94 నేషనల్ రోలింగ్ 21-69. రాలీస్ ఇండియా 125-00; ఫిలిప్స్ కార్బన్ 14-37. శ్రీరంగా కోల్డ్ స్టోరేజ్ 10-25 సిర్ సిల్క్ 7-59 యూనియన్ కార్బైడ్ 33 69; యూనివర్సల్ ఎలెక్ట్రిక్ 7-87; యూనివర్సల్ కేబుల్ 11-50; బెంగాల్ పేపర్ 26-75 స్టాప్రోడక్ట్స్ 9-00. సిర్పూర్ 12-12 స్టార్ 9-25; కేసరాయి 7-69, హుల్లీ గ్యాంజెస్ ప్రైవేటిక్ 44-00; సాహురియల్ ప్రాపర్టీ 2-46 ఇండియా స్టీమ్ పిప్ 6-50,

సుగర్స్:- రజాబులాంద్ 9-62, ఎస్. కె. జి. 8-00.

టీ:- హాసిమర 13-56.

ప్రిఫరెన్స్ వాటాలు:- యునైటెడ్ 82-00; ఆంగ్లో ఇండియా 96-00; టైయర్స్ 114-75; ఇండియన్ అల్యూమినియమ్ 65-50; ఇండియన్ రబ్బర్ 63-50; జార్డైన్ 58-00; ఓరియంట్ పేపర్ (ప్రథమ) 94-50.

సూనెగింజల మార్కెట్

హైదరాబాద్ సెప్టెంబర్ 4

రెడీ ధరలు :-

అముదాలు 81-00; ఆముదం 16-75; వేరుసెనగ 113-50; వేరుసెనగనూనె 27-87; వేరుసెనగ కేకు 31-50.

మద్రాస్ స్టాక్ ఎక్స్ఛేంజి

ముగింపు ధరలు (సెప్టెంబరు 4)

సెక్యూరిటీలు:-భారతప్రభుత్వ రుణాలు 4 1/2 శాతం (1965) 99-85; (1966) 99-90; మద్రాసు ప్రభుత్వ రుణాలు 4 1/4 శాతం (1970) 98-72; (1972) 97-75; 4 1/2 శాతం (1974) 98-25.

బ్యాంకులు :- ఇండియన్ బ్యాంకు 157-00; ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు 146-50; పంజాబ్ నేషనల్ బ్యాంకు 20-50.

సుగర్స్:- అంధ్రా 13-55, కావేరి 99-75, ఇ. ఐ. డి. 36-25, కె.సి.పి. 24-00, మైసూర్ 28-33.

రబ్బర్స్:- కైలాస్ 6-46, మలంకరా 17-00, రాజగిరి 22-10, వైకుండమ్ 35-50.

టీ:- దేవషోల 30-65, హైలాండ్ రియా 12-65, హైల్యాండ్ 14-75, బాన్‌సుక్ 21-87, పార్క్‌సైడ్ 25-25, సీరీ మెడ్ 20-62, యునైటెడ్ నీలగిరి 28-10.

కాఫీ:- కాఫీల్యాండ్స్ 16-75, రాజేంద్ర 18-00.

టెక్స్‌టైల్స్ :- బకింగుహామ్ 275-50, కోయంబత్తూర్ కాటన్ 270-00; కోయంబత్తూర్ కాటన్ 151-00, కోయంబత్తూర్ పవరొనీర్ 246-50, ధనలక్ష్మి 183-50, మెట్టూర్ 277-50, ప్రీమియర్ 264-00, రాజలక్ష్మి 87-00, వెంకటేశ 142-00; వాసంత 234-00.

కెమికల్స్:- ఫ్యాక్ట్స్ 5-00, తిరువాన్కూర్ కెమికల్స్ 19-20.

ట్రాన్స్‌పోర్ట్స్:- స్టాండర్డ్ మోటార్స్ 10-15, ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్స్ 185-00.

మిశ్రమజాబితా:- బిన్నీ 269-00, కార్బొరండమ్ 177-00, మద్రాస్ రబ్బర్ 10-25, ప్యారీస్ కన్‌స్ట్రక్షన్ 2-97, రాలీస్ ఇండియా 123-50, టెక్స్‌టూల్స్ 154-00. యునైటెడ్ టెక్నికల్స్ 33-00, వెస్ట్రన్ ఇండియా ప్లైవుడ్స్ 217-00.

నగర మార్కెట్

కొత్తూరి సీతయ్య గుప్త
ఫోన్ : 41255

100 కిలో గ్రాముల తూకం
శుక్రవారం 4-9-1964

తెల్ల జొన్నలు	70-00	78-00
చట్టి జొన్నలు		
పచ్చ జొన్నలు	62-00	63-00
పసుపు	125-00	150-00
పెద్ద కందులు	90-00	95-00
ఎర్రకందులు	85-00	92-00
పెసలు	75-00	77-00
కుసుమలు	71-00	72-00
మినుములు	58-00	61-00
నువ్వులు	170-00	190-00
యిలాతిపలుకు	111-00	115-00
పెద్దయిలాతి	135-00	138-00
అముదాలు	79-00	81-00
పత్తిగింజలు	41-00	46-00
మాచె (10కిలో గ్రాములకు)	27-00	
పెద్ద కండిపప్పు	125-00	129-00
చిన్న కండిపప్పు	118-00	122-00
మినప పప్పు	78-00	80-00
పెసర పప్పు	105-00	110-00
సెనగ పప్పు	95-00	100
సిరిసెనగ పప్పు	115-00	---
లంక పప్పు	---	---
ధనియాలు	218-00	220-00
ఉలవలు	44-00	45-00
బెల్లం	70-00	90-00
మిర్చి	140-00	175-00
చింతపండు	70-00	103-00
ఉల్లిగడ్డ	25-00	31-00
బంగోధుమలు	110-00	120-00
ఎగోధుమలు	90-00	96-00

బొంబాయి మార్కెట్

శుక్రవారం 4-9-1964

వెండి రెడి	257-50
పుదీన	86-00
పాదరసం	2550
కర్పూరం	34-00
లవంగాలు	305-00
కొబ్బరి నూనె	27-75
మిరియాలు	180-00
జాగిరుక్కు	660-00
సీసం	300-00
తగరం	325-00
తుత్తునాగరం	344-00
నూనెగింజలు రెడీ	
వేరుసెనగ పెద్దది	63-25
నిజాం	64-50
కోరమాండల్ రెడి	66-50
అవిసె పెద్దవి	48-00
చిన్నవి	47-00
ఆముదాలు పెద్దవి	37-50
ఆముదాలు (మద్రాసు)	33-75
వేరుసెనగనూనె	27-00
అవిసెనూనె	20-10
ఆముదం	19-00
ఆముదం (రెండవ)	17-25



కూకట్‌పల్లిలో గత గురువారంనాడు ఇండియన్ టెలిఫోనే ఫ్యాక్టరీకి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శంకుస్థాపన చేసిన దృశ్యం.

(సెంట్రల్ స్టుడియో)

అజ్ఞాతోద్యమ నాగా నాయకులతో చర్చలు ఈనెల 16నప్రారంభం

షిలాంగు, సెప్టెంబరు 4 (పి. టి. ఐ.)

నాగా అజ్ఞాతనాయకులకు ప్రభుత్వ ప్రతినిధుల మధ్య జరగనున్న ముఖాముఖ చర్చలు ఈ నెల 16వ తేదీలోగా సాధ్యపడవని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ప్రాథమిక చర్చలు సెప్టెంబర్ 16వ ప్రారంభంకావడం సంభవమని అధికార వర్గాలవారు పేర్కొంటున్నారు.

చర్చలకు వచ్చేముందు తమలో కొందరు తమ అభిమానులైన గ్రామీణ ప్రజలతో శాంతి ప్రతిపాదనలపై సమగ్రంగా చర్చలు జరపడం అవసరమని భావిస్తున్నట్టు అజ్ఞాత నాయకులు తెలియజేసారు.

వచ్చే ఆదివారం (ఈ నెల 6వ తేదీ) నాడు సాయుధ చర్యల విరమణ అనంతరం ప్రశాంత వాతావరణంలో అజ్ఞాతోద్యమవర్గాల వారు సమాలోచనలు జరుపుకొనే అవకాశం ఏర్పడుతుంది.

ఇటీవల చెదురు మెదురుగా జరుగుతున్న విద్రోహచర్యలు, దాడులపట్ల ప్రభుత్వం ఆందోళన చెందుతున్నది.

అస్సామ్ ముఖ్యమంత్రి శ్రీ దాలిహో ఈ విషయం రెవరెండ్ మైకేల్ స్కాట్‌కు తెలిపారు. మైకేల్ స్కాట్ అజ్ఞాత నాయకులను ప్రశ్నించగా, సాయుధచర్యల నిలిపివేత ఒప్పందం విషయం మారుమూల ప్రాంతాలలో తమఅనుయాయులకుఅందలేదని, సెప్టెంబర్ ఆ తర్వాత, కార్యక్రమ చర్యలు పూర్తిగా నిలిచిపోగలవని ఆయన తెలుపుతున్నారు.

బలిమెలప్రాజెక్టు ప్లాను రష్యాలో తయారీ

కలకత్తా, సెప్టెంబరు 4 (పి.టి.ఐ)

సోవియట్ సాంకేతిక నిపుణుల సహాయంతో ఒరిస్సానది నీలరుపై నిర్మిస్తున్న బలిమెల జలవిద్యుచ్ఛక్తి ప్రాజెక్టుప్లానును లెనిన్‌గ్రాడ్ టిడ్రోప్రాజెక్ట్ ఇన్‌స్టిట్యూట్‌లో సిద్ధంచేస్తున్నారు.

ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయినట్లయితే ఒరిస్సాకు అదనంగా 4 లక్షల 80 వేల కిలో వాట్ విద్యుచ్ఛక్తి సరఫరా కాగలదని సోవియట్ సమాచార శాఖ వెలువరిచిన పత్రికా ప్రకటన తెలుపుతున్నది.

బలిమెలలో 8 టర్బైన్లు, జనరేటర్లు నెలకొల్పుతారు. యంత్రాలు సోవియట్ యూనియన్‌లోనే తయారు చేస్తారు.

సోవియట్ నిపుణులు తయారుచేసి ఇచ్చే ప్లాను ప్రకారం భారత ఇంజనీరు హైడ్రోఎలక్ట్రిక్ స్టేషన్‌ను నిర్మిస్తారని ఆ ప్రకటన తెలుపుతున్నది.

విజయవాడకు ఆస్ట్రేలియా హైకమిషనర్ రాక

విజయవాడ, సెప్టెంబర్ 4

ఆస్ట్రేలియా హైకమిషనర్ సర్ జేమ్స్ ప్లిమ్సోలి, హైకమిషన్ సెకండ్ సెక్రటరీ కె. డి. ఆండర్సన్ విజయవాడ, బందరు, అమరావతి పట్టణాలు సందర్శించారు. బందరులో ఆంధ్రా సైంటిఫిక్ కంపెనీని హైకమిషనర్ చూసారు. స్థానిక అధికారులను, ప్రజలనుకూడా ఆయన కలుసుకున్నారు.

విజయవాడలో నీటి ఎద్దడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబర్ 4

కృష్ణానది తీరాన వెలకొల్పిన ఐదు పంపువెట్లు నీటిలో మునిగిపోయినందువల్ల గత నెలనుండి విజయవాడలో నీటి కొరత ఎక్కువగా ఉంది. పట్టణం అవసరాలకు సరఫరా చేయడానికి 50 లక్షల గ్యాలన్‌ల నీరు అవసరం కాగా, 30 లక్షల గ్యాలన్‌ల నీరు మాత్రమే లభిస్తోంది. గవర్నర్ పేట గాంధీనగర్‌ల, లోని వాటర్ టాంకులకు నీరు సరఫరా కావటంలేదు. పూర్ణానందంపేట, సత్యనారాయణపురం, వంటి ప్రాంతాలలో కూడా స్త్రీలు గోతులలో పర్చాటు చేసిన పంపుల దగ్గరకువెళ్ళి నీళ్ళుతెచ్చుకోవలసి వస్తోంది.

సికిందరాబాద్‌లో సాయిబాబా పూజలు

సికిందరాబాద్, సెప్టెంబరు 4

సికిందరాబాదు మార్కెట్ విధిలోని శ్రీ టి. వి. ఆర్. నాయుడు నివాస గృహంలోని శ్రీ సాయిమందిరంలో మిసామ్‌నగర్ స్వామి కేశవయ్యజీ నిన్న పూజచేసి, విభూతి ప్రసాదం పంచిపెట్టారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి చంద్రారెడ్డి, ప్రజారోగ్య శాఖ కార్యదర్శి శ్రీ కృష్ణస్వామి, మొదలైన అనేక మంది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు సుమారు వెయ్యి మంది పూజకు హాజరైనారు.

ట్రక్కు క్రింద పడి ఇద్దరికి గాయాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్, సెప్టెంబర్ 3

సికిందరాబాద్ స్టేషన్ వద్ద నేటి రాత్రి సంభవించినరోడ్డు ప్రమాదంలో ఒక బాలిక, మరొక మహిళ గాయపడ్డారు.

ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించి వస్తున్న మిలిటరి ట్రక్కు క్రింద వారు పడ్డారు. గాయపడ్డ వారికి గాంధీ ఆస్పత్రిలో చికిత్సచేసి పంపివేసారు.

నూరేళ్ళు బతకడానికి కొన్ని చిట్కాలు

అలహాబాద్, సెప్టెంబర్ 3 (పి.టి.ఐ)

సిగరెట్లు కాల్చకుండా, క్రమబద్ధంగా ఆహారాన్ని స్వీకరిస్తూ ప్రతిరోజూ వ్యాయామం చేస్తూ ఉద్రేకాలకు లోనుకాకుండా స్థిరచిత్తంతో ప్రశాంతంగా ఉండే పక్షంలో వేదకాలంనాటి వలెనే ఇప్పుడు కూడా ఎవరైనా నూరేళ్ళు జీవించవచ్చు.

క్రమబద్ధంగా ఆహారం స్వీకరించడమంటే వయస్సు 30 ఏళ్లు దాటినమీదట క్రొవ్వుపదార్థాలు చక్కెర వాడకం తగ్గించాలి.

అలహాబాద్ రోటరీక్లబ్‌లో గతరాత్రి ప్రసంగిస్తూ మోతీలాల్ నెహ్రూ మెడికల్ కాలేజికి చెందిన డాక్టర్ బి.యల్.అగర్వాల్ పై విధంగా అన్నారు.

ఉర్దూ ఆర్ట్స్ కళాశాల విద్యార్థి సంఘం

హైదరాబాదు, సెప్టెంబర్ 4

మోతీలాల్ నెహ్రూ యూనిటెంటర్ డైరెక్టర్ శ్రీ ఫజ్లర్ రెహమాన్ నేడు హిమాయత్ నగర్‌లోని ఉర్దూ ఆర్ట్స్ కళాశాల విద్యార్థి సంఘానికి ప్రారంభోత్సవం చేసారు. భారత దేశంలో ఉర్దూ భాషకు మంచి భవిష్యత్తు ఉన్నదని, అయితే ఉర్దూ సాహిత్యానికి కూడా అలా మంచి భవిష్యత్తు ఉన్నదా అంటే చెప్పలేమని శ్రీ రెహమాన్ తమ ప్రసంగంలో అన్నారు.

ప్రిన్సిపాల్ శ్రీ హుస్సేన్ ఆహ్వానితులకు స్వాగతం చెప్పారు. విద్యార్థి సంఘం అధ్యక్షుడు సయ్యద్ మహమ్మద్ కాద్రి, మహమ్మద్ సిద్దిక్ అమ్జద్ సభలో ప్రసంగించారు.

నగరంలో టీచర్ల రక్షణ దినం

హైదరాబాద్, సెప్టెంబర్ 4 (పి.టి.ఐ)

జీవనానికి సరిపోయే వేతనాలు, సాంఘిక భద్రత కావాలన్న తమ అభ్యర్థనలను అమలు జేయడానికై "గవర్నమెంట్ టీచర్స్ యూనియన్" ప్రయివేట్ టీచర్ల గిల్డు సంయుక్త ఆధ్వర్యంలో "టీచర్ల రక్షణ దినం" జరిపారు.

ఒక రోజు ఇంకా ఉపవాసం చేసి సాయంత్రం బహిరంగ సభలో ఉపవాసాన్ని విరమించారు.

శ్రీ వి. పి. రాఘవాచారు, ఇంకా ఇతరఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రసంగించారు.

3 వేలు విలువచేసే మిషన్లుదొంగతనంచేసిన బాలుని అరెస్టు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 3

నగరంలోని ఒక ఇంజనీరింగు సంస్థ నుండి 3000 రూపాయలు విలువచేసే మిషిన్లు, మిషిన్ టూల్స్ దొంగిలించాడన్న నేరంపై ఒక 14ళ్ళ పిల్లవానిని సిటీ పోలీసు సెంట్రల్ కంట్రోల్ స్టేషన్ అరెస్టు చేసింది.

నగరంలో జరిగిన ఇంకా అనేక దొంగతనాలకు ఈ పిల్లవాడు కారకుడైనట్టు అనుమానిస్తున్నారు.

సెంట్రల్ రైల్వే

బొంబాయి వి.టి.-పూనా, ఆగ్రా కంటోన్మెంట్ స్టేషన్లలో సేఫ్ డిపాజిట్ లాకర్ల సౌకర్యం

ప్రయాణీకులు తమ విలువైన వస్తువులను భద్రపరచుకోడానికి సౌకర్యంగా బొంబాయి వి. టి., పూనా, ఆగ్రా కంటోన్మెంట్ స్టేషన్లలో సేఫ్ డిపాజిట్ లాకర్ సౌకర్యం కలదని యాత్రికులకు తెలియ యడమైనది.

ఈ లాకరు 36" × 12" × 17" కొలతలు కలిగి ఉన్నాయి అనగా ఒక చిన్న సూటుకేసు పెట్టడానికి సరిపడంత విస్తీర్ణంగా ఉంటాయి. ఒక్కొక్క లాకరుకు కనీస ఛార్జు ఒక రూపాయి తక్కువ కాకుండా ప్రతి 24 గంటలకు లేదా అందులో కొంత భాగానికి రు. 0 = 50 పైసలు వంతున స్వల్ప ఛార్జీ వసూలు చేస్తారు. డిపాజిట్ క్రింద 5 రూపాయలు చెల్లించాలి. అద్దె సొమ్ము చెల్లించి, లాకరును ఖాళీ చేసినప్పుడు డిపాజిట్ సొమ్ము వాపసు ఇవ్వబడుతుంది.

అపాయకరమైనవస్తువులు, పేలుడు పదార్థాలు, క్రుళ్ళిపోయే వస్తువులు మొదలైన వాటిని లాకర్ లో పెట్టడానికి అనుమతించరు.

తదితర నిబంధనలకు సంబంధించిన వివరాలను లొంబాయి వి.టి., పూనా స్టేషన్ మాపరెంటెండెంట్లు, ఆగ్రా కంటోన్మెంట్ స్టేషన్ మాస్టర్ వద్ద నుండి తెలుసుకోవచ్చును.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

ధారుల్‌షఫా, హైదరాబాద్

టెండర్ నోటీస్

ఈ దిగువనుదహరించిన వాహనాలను, క్రింద సూచించిన స్పెసిఫికేషన్స్‌తో సహా, సరఫరా చేయడానికి, హైదరాబాద్ స్టేట్ బ్యాంక్ వద్ద గట్టిబ్రాంచిలో ఎర్నెస్ట్‌మనీ డిపాజిట్ చేసి, చెలాన్‌ను జతపరిచిన సీల్డు టెండర్లు, హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డైరెక్షన్)చే, హైదరాబాద్ లక్డీకాపూల్‌లో, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో 18-9-1964 మధ్యాహ్నం 2 గంటలవరకు స్వీకరించబడతాయి. టెండర్లు పెట్టుకున్నవారు, లేక వారిచే అనుమతి పొందిన వారి ప్రతినిధులు సమక్షంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డైరెక్షన్), ఎం. సి. హెచ్, హైదరాబాద్ అదేరోజు సాయంత్రం 4 గంటలకు పిల్చు టెండర్లను తెరుస్తారు.

వాహనాల స్పెసిఫికేషన్లు టెండర్ నిబంధనలుకల టెండర్ ఫారాలను, మున్సిపల్ పైజరీలో ఒక రూపాయి చెల్లించి 18-9-1964 తేదీ వరకు కార్యాలయం పనిచేసే కాలంలో, హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, అసిస్టెంట్ ఇంజనీర్ (మెకానికల్) కార్యాలయంనుండి పొందవచ్చు. ఎట్టి పరిస్థితులలోను టెండర్ ఫారానికి చెల్లించిన సొమ్మును రిఫండ్ చెయ్యరు.

హైదరాబాదీ రాడిల్‌షాపులోని, అసిస్టెంట్ ఇంజనీర్ (మెకానికల్) ఎం.సి హెచ్. కార్యాలయంనుండి, ఇతర వివరాలను పొందవచ్చు.

ఏ ఒక్క టెండర్లను కాని, అన్ని టెండర్లనుకాని ఎట్టి కారణం తెలియచేయకుండానే, ఆమోదించే లేక తిరస్కరించే అధికారం హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్థాయీ సంఘానికి కలదు.

	అంచనా ఎర్నెస్ట్‌మని మొత్తం
1. అంబులెన్స్‌వారు (పెట్రోలుతోనడిపే ఇంజనుతో) ౩	32000 రు. 600
2. అంబులెన్స్ వ్యాను. (పెట్రోలు, లేక డీసెల్ ఆయిల్‌తో నడిపే ఇంజనుతో)	రు. 32000 రు. 600

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డైరెక్షన్)
ఎం. సి. హెచ్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

చిట్ టెండర్ నోటీస్

పిలువ వేయబడిన టెండర్లు రిజిస్టరు అయిన మొదటితరగతి కంట్రాక్టర్లుగాని లేక పెద్

ఐక్యఅరబ్ రిపబ్లిక్ మంత్రి ఢిల్లీరాక

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4 (పి.టి.ఐ)

ఐక్యఅరబ్ రిపబ్లిక్ వైజ్ఞానిక పరిశోధనశాఖామంత్రి అహమద్ రియాద్ తుర్కీ ఐదు రోజుల పర్యటనపై నేటి ఉదయం ఇక్కడికి వచ్చారు. ఆయన వెంట ఆ మంత్రిత్వశాఖలో శాశ్వత ఉపకార్యదర్శి డాక్టరు ఎన్. ఎమ్. హాఫిజ్ కూడా వచ్చారు.

ఇండియా అరబ్ రిపబ్లిక్ మధ్య శాస్త్ర సాంకేతికసహకార ఒప్పందంపై శ్రీ తుర్కీ, శ్రీ ఛాగ్లా 7వ తేదీనాడు సంతకాలు చేస్తారు.

నేడు, రేపు ఉదయం
11-30 గం.కు ఆటలు
సాథీపాకేబంధా
(బెంగాలీ)
అంతర్జాతీయంగా "ఉత్తమ నటి"గా మచిత్రాసేన్‌కు మాస్కోలో జరిగిన 8వ అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలలో బహుమతిని సంపాదించిపెట్టిన చిత్రం.
లిబర్టీ
హైదరాబాద్

బోనస్‌పై నిర్ణయాలు
అమలుకు వచ్చే పార్లమెంట్ సమావేశంలో బిల్లు
కేంద్ర కార్మిక మంత్రి శ్రీ సంజీవయ్య ప్రకటన

హైదరాబాద్ సెప్టెంబర్ 4

బోనస్ కమిషన్ సిఫార్సులపై కేంద్ర ప్రభుత్వం గైకొన్న నిర్ణయాలను అమలుపరచడానికి త్వరలో పార్లమెంటులో బిల్లును ప్రవేశపెడుతున్నట్టు కేంద్ర కార్మిక, ఉద్యోగ కల్యాణశాఖ మంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడిక్కడ ప్రకటించారు.

బేగంపేట విమానాశ్రయం వద్ద పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ వచ్చే పార్లమెంటు సమావేశంలోనే బిల్లును ప్రవేశపెట్టాలని తాను అభిలషిస్తున్నట్టు ఆయన చెప్పారు.

బోనస్ కమిషన్ సిఫార్సులపై తుది నిర్ణయం గైకొనడానికి ముందు ప్రభుత్వం అన్నిఅంశాలనూ సాకల్యంగా పరిశీలించిందని ఆయన అన్నారు.

వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలు

వ్యవసాయ కూలీల కనీసవేతన నిర్ణయం గురించి వచ్చిన కొన్ని అభ్యర్థనలను తన మంత్రిత్వశాఖ పరిశీలిస్తున్నదని దేశమంతటికీ వర్తించగల విధంగా కనీస వేతనాలు నిర్ణయించి గట్టిగా అమలు పరచాలని శ్రీ సంజీవయ్య అన్నారు.

కొన్ని రాష్ట్రాలు కనీస వ్యవసాయ వేతనాలను ఆయారాష్ట్రాల అన్ని ప్రాంతాలకు వర్తించేవిధంగా నిర్ణయించాయని, కొన్ని రాష్ట్రాలు ఆయారాష్ట్రాల కొన్ని కొన్ని ప్రాంతాలకు మాత్రమే నిర్ణయించాయని ఆయన తెలిపారు.

వ్యవసాయ రంగంలో అత్యధిక సంఖ్యలో కార్మికులు ఉన్నారని, కాబట్టి ఈ సమస్య అన్నిటికంటే జటిలమైన సమస్య అని ఈసమస్య పై తన మంత్రిత్వశాఖ పరిశీలన జరుపుతున్నదని కేంద్ర కార్మిక మంత్రి అన్నారు.

ఢిల్లీకి 30 మైళ్ళ దూరంలో ఛావ్లా గట్టుకు పడిన గండిని పూడ్చడానికి సైనికులు కృషి చేసిన దృశ్యం. ఢిల్లీ నగరానికి వరద ప్రమాదం తీవ్రతరం కాకుండా చేయడానికి గత మంగళవారం నుండి నిర్విరామ కృషి జరిగింది.

శ్రీ పి శేషాద్రికి సాయంత్రపు లా కాలేజి రజత పతకం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 3

లా కాలేజి(సాయంత్రపు కళాశాల) దినోత్సవంలో మొన్నసాయంత్రం అడ్వకేటు జనరల్ శ్రీ బి. వి. సుబ్రహ్మణ్యం 1963వ సంవత్సరం ఏప్రిల్ నెలలో జరిగిన ఎల్. ఎల్. ఎం. పరీక్షలో ప్రథమ స్థానియై ఉత్తీర్ణుడైన విద్యార్థి శ్రీ పి. శేషాద్రికి రజతపతకంబహూకరించారు

లాకాలేజి విద్యార్థి యూనియన్ 'స్టడి సర్కిల్' ఈ రజత పతకాన్ని శ్రీ శేషాద్రి ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణుడైనందుకు, ఆయన ఈ అధ్యయన కేంద్రానికి చేసినవిశిష్ట సేవకపరిగణనగా బహూకరించింది.

ఎల్లారెడ్డిలో పట్టపగలు దొంగతనం

ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 2 స్వ.వి.

ఇక్కడ ఇటీవల మిట్ట మధ్యాహ్నం వేళ శ్రీ త్యాగిగంగయ్య అనే వైద్యుని ఇంట్లో దొంగతనం జరిగింది.

60 తులాల బంగారు నగలు, 100 తులాల వెండివస్తువులు 2980 రూపాయల నగదు రొక్కం (నోట్లు) పోయినట్టు ఇంటి యజమాని పోలీసులకు రిపోర్టు ఇవ్వగా వారువచ్చి పంచనామా చేశారు.

ఇంటికి తాళంవేసి ప్రక్కవీధి ఇంటికి పోయివచ్చే లోపలనే ఈ దొంగతనం జరిగినట్టు అవ్యక్తి పోలీసులకు ఇచ్చిన రిపోర్టులో తెలియజేశారు.

పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు కాని ఎవ్వరూ పట్టుబడినట్టులేదు. పట్టపగలే ఇట్టి దొంగతనం జరగడం వల్ల ప్రజలలో భయాందోళనలు వ్యాపించాయి.

ఉథాంట్‌కు అన్వర్థత

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబర్ 4

ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ విషజ్వరానికి గురిఅయి మంచం పట్టారని సమితి ప్రతినిధి ఒకరు చెప్పారు.

దేశీయ ఔషధాల ప్రమాణనిర్ణయంపై సలహాసంఘం చర్చ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3

రాష్ట్రాలలో ఔషధాల కంట్రోల్లు. రాష్ట్రాలలో ఆయుర్వేద వైద్యశాలలకు డైరెక్టర్ల సమిష్టి సమావేశంలో ఆరోగ్యశాఖమంత్రి, ఆయుర్వేదం, యునానీమందులపైన కంట్రోళ్ళను అమలు పరచటాన్ని గురించి చర్చను ఆరంభించారు. ఈ సమావేశం క్రిందటినెల 29న జరిగింది. అప్పుడు మాట్లాడుతూ మంత్రి, సవరించబడిన ఔషధాల చట్టంక్రింద పరిమితి పద్ధతిలో ఈ కంట్రోళ్ళను అమలుపరచాలని తలంచారనీ, ఆయుర్వేదం యునానీ ఔషధాలను చేయటకుసంబంధించిన గ్రంథాలను (ఫార్మకోపియాస్) తయారుచేయటానికి ప్రభుత్వం అప్పుడే సంఘాలను యేర్పాటు చేసిందని చెప్పారు. ప్రస్తుతం ప్రచారంలో వున్నట్టి ఇండియన్ ఫార్మకోపియాలో దేశీయ వైద్య విధానాలలో వాడుతున్న చాలా మందులను గురించి వ్యాసాలున్నాయనీ ఆమె అన్నారు. ఆ ఔషధాలను పరీక్షించడానికీ, గుర్తించడానికీ వీలౌతుందని ఆమె చెప్పారు. ఔషధాలను పరీక్షించడంలో మనం ఆధునిక పద్ధతులను అనుసరించవలసి వున్నదనీ ఆమె అన్నారు. చూర్ణాలు, గుటికలు, ఆస్వాలు మొదలైనవి తయారుచేయటానికి అనుసరించే పద్ధతి, ఔషధాలు తయారుచేయడంలో ఆధునిక పద్ధతులకు చాదాపు సమానంగానే వుందనీ అయితే సోధన, భస్మాలు మొదలైనవాటిని తయారుచేయటానికి ఆయుర్వేదంలో ప్రత్యేక పద్ధతులను అనుసరిస్తారు మంత్రిచెప్పారు. అందుచేత, ఈ ప్రత్యేక విషయాలను తెలుసుకోగలగాలంటే, ఈ కంట్రోళ్ళను అమలుపరచే ఇన్‌స్పెక్టర్లకు ఆధునిక విజ్ఞానశాస్త్రాలలో శిక్షణ యివ్వటానికి తోడు, యునానీ, ఆయుర్వేద పద్ధతులలో మందులు తయారుచేసే పద్ధతులు గూడా బాగా తెలిసివుండటం అవసరమని మంత్రి అన్నారు.

ఈ సమావేశంలో ఈ విషయాన్ని గురించి బాగా చర్చ జరిగింది. సవరించబడిన చట్టం నిబంధనలనుగూడా ప్రస్తుతం పనిచేస్తున్న ఔషధాల కంట్రోల్ వ్యవస్థ అమలుపరచాలని చాలామంది భావించారు. అయితే ఆయుర్వేదం, యునానీ మందుల విషయంలో ప్రత్యేక అంశాలలో ఈ వ్యవస్థకు సహాయపడడానికిగాను రాష్ట్రప్రభుత్వాలు ప్రత్యేక సంఘాలను యేర్పాటుచేయాలి. ఆయుర్వేదం, యునానీ మందులను, ఆధునిక మందులను తయారు చేయడంలో నిపుణులు ఈ సంఘాలలో సభ్యులుగా వుండాలి. అంతేగాకుండా రాష్ట్రాలలోని కంట్రోల్ వ్యవస్థలకు ఈ విభాగాలలో మంచి విజ్ఞానంగల వ్యక్తుల సహాయం వుండాలి. ఆధునిక విజ్ఞాన శాస్త్రాలలో తగినంత విజ్ఞానం వున్నట్టి ఆయుర్వేదం, యునానీవైద్య విధానాలలో పట్టభద్రులను ఇన్‌స్పెక్టర్లుగా నియమించే విషయం యోచించాలనిగూడా ఈ సమావేశంలో సమ్మతించారు.

ఆరోగ్యకరమైనపరిస్థితులలోతయారైనట్టి ప్రమాణపూర్వకమైన ఔషధాలను ప్రజలకు అందివ్వడమే ఈచట్టంఅదర్శం అయినందున, అందరి సహకారంతో ఈ ఔషధాల చట్టంలోని నిబంధనలను అమలుపరచటంలో యిబ్బంది ఉండకపోవచ్చని మంత్రి అన్నారు.

ప్రాంతీయ ప్రణాళికా రచనా మండలి పునర్నిర్మాణం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3

ప్రణాళికా సంఘం గృహ నిర్మాణ ప్రాంతీయ ప్రణాళికా రచనా వ్యవహారాల మండలిని పునర్నిర్మించడం జరిగింది. ప్రణాళికా సంఘ సభ్యులు ప్రొఫెసర్ ఎమ్. ఎస్. ధాకర్ ఈ మండలి అధ్యక్షులు.

21 మంది సభ్యులతో ఈ మండలిని తిరిగి ఏర్పాటుచెయ్యడం జరిగింది. ఈ మండలి గృహనిర్మాణ, ప్రాంతీయ ప్రణాళికా రచనలకు సంబంధించిన రంగంలో ప్రణాళికలద్వారా సాధించిన అభివృద్ధిని సమీక్షించి, చతుర్థ పంచవర్ష ప్రణాళికలో అమలుజరిగే వివిధ కార్యక్రమాల విషయంలో ప్రణాళికా సంఘానికి సలహాలు ఇస్తుంది.

ఇంతకుముందు1960లో ఏర్పాటైన గృహ నిర్మాణ, ప్రాంతీయ ప్రణాళికా రచనా వ్యవహారాల మండలిలో 40 మంది సభ్యులు ఉండేవారు. అప్పటి ప్రణాళికా, కార్మిక, ఉపాధికల్పన శాఖ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ఈ మండలి అధ్యక్షులుగా ఉండేవారు.

శ్రీశైలం ప్రాజెక్టు సమీపంలో విమానాలు దిగడానికి వసతి

కర్నూలు, సెప్టెంబరు 4 (పి. టి. ఐ)

శ్రీశైలం జలవిద్యుచ్ఛక్తి ప్రాజెక్టు డాం సమీపంలో విమానాలు దిగేవసతి కల్పించడానికి శాశ్వతాధికారంగా అవస్థలాలను ఎన్నిక చేయడం జరిగిందని జిల్లాకలెక్టర్ శ్రీ ఎస్. ఎ. ఖాదర్ నేడిక్కడ విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు. వీటిలో ఏదోఒకదానిపై తుదినిర్ణయం గైకొని నిర్మాణంపనులు చేపడతారు.

ఈ జిల్లాలో భూముల సేకరణ పనులను నిర్వహించడానికిగాను ఒకస్పెషల్ కలెక్టర్‌ను నియమించే విషయంపై రాష్ట్ర అధికారులతో మాట్లాడడానికి రెవిన్యూలోర్డు రెండవసభ్యుడు కె. సి. ఎస్. స్వామి ఏనిమిదవతేదీన ఇక్కడికి రానున్నారు.

ఈ పనిబోసం కర్నూలులో ఒకరు, మహబూబ్ నగర్‌లో ఒకరు ఇద్దరు డెప్యూటీ కలెక్టర్లను ఇదివరకే నియమించారు.

17వ వారం!

దీపక్ సెలెక్ట్
హైదరాబాద్ బోలారం
రోజు 3 ఆటలు:
2-30, 6-00, 9-15.

6వ సంయుక్త వారం!
ఉసంలో: హైదరాబాద్
సారథి: సికిందరాబాద్
మధురాతి మధురం
కె.వి.మహాదేవన్ సంగీతం!

రోజు 3 ఆటలు 2-30, 6-15, 9-30

రాబోవు పండగలకు తాజా ఆకర్షణలు
ఆధునిక స్టైల్ అండ్ డిజైనులలో కొనండి

* బుష్‌షర్టులు,
* ఫుల్ షర్టులు.
* పాంట్లు,
* బాబా షర్టులు,
మరియు
* ఫ్రాకులు
ప్రఖ్యాత మిల్లుల టెరిన్, కాటన్, సిల్కు వస్త్రాలతో
రామ్ డ్రెసెస్
వారిచే తయారు చేయబడినవి.
RAM DRESSES
మీ పట్టణంలో మీకు సమీపంలోవున్న రెడీమేడ్ డీలర్‌ను కలుసుకోండి.
షోరూములు:
సుల్తాన్‌బజార్ క్రాస్ హైదరాబాద్ | 652, రాష్ట్రపతిరోడ్ సికిందరాబాద్
తయారుచేయువారు:
ఎస్. బి. రామ్ అండ్‌కో
హైదరాబాద్ - 20 A. A.

ఇండోనీషియాపై భద్రతామండలికి మలేసియా ఫిర్యాదు

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబర్ 4 (పి.టి.ఐ)

పారాట్రూపర్లను జొహోర్ మండలంలో విమానాలనుండి దింపడం ద్వారా ఇండోనీషియా దురాక్రమణ జరిపినదన్నమలేసియాఫిర్యాదుపై చర్చించే నిమిత్తం ఐక్యరాజ్యసమితి భద్రతామండలి వచ్చే మంగళవారం వాడో లేక బుధవారంవాడో సమావేశం కానున్నది.

ఈనెలలో భద్రతామండలి అధ్యక్షుడైన సోవియట్ ప్రతినిధికి మలేసియా నిన్న తమ ఫిర్యాదును అందజేసింది. భద్రతామండలి సమావేశం వెంటనేజరగాలని మలేసియా కోరింది.

అయితే మలేసియా ప్రతినిధివర్గం ఇక్కడికి వచ్చేవరకు వ్యవధి కావాలని వారేకోరడం, అమెరికాలో కార్మిక దినోత్సవం సందర్భంగా ఈ వారాంతంపై సెలవు కావడంవల్ల భద్రతామండలి సమావేశం మంగళవారం వరకు సాధ్యపడలేదు.

ఈ సమస్యను భద్రతామండలికి నివేదించే విషయంలో మలేసియా చాలా కాలం పాటు సంశయంతో ఆగింది. దౌత్యరాయబారాల ద్వారా సమస్య పరిష్కారానికి మలేసియా యత్నించింది. ఉథాంట్ మధ్యవర్తిత్వానికి మలేసియా యత్నించింది. కాలక్షేపం కల్పించకోవలదని సమితి కార్యదర్శిని ఇండోనీషియా అధ్యక్షుడు సుకర్నో కోరడంతో అది సాధ్యపడలేదు.

సింగపూర్‌లో కర్ఫ్యూ విధింపు

సింగపూర్:-గెలాంగ్ ప్రాంతంలో కల్లోలాలు చెలరేగడం తత్ఫలితంగా ఒకరు మరణించడంతో ప్రభుత్వం కర్ఫ్యూ విధించింది. శాంతిభద్రతలపరిరక్షణకై ప్రాంతీయ సైన్యాన్ని రప్పించారు.

శాసన మండలికి ఉపఎన్నిక కార్యక్రమం

హైదరాబాద్, సెప్టెంబర్ 3

శ్రీ కె. ఆదికేశవులు నాయుడు మృతివల్ల ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో చిత్తూరు స్థానిక సంస్థల నియోజక వర్గంనుంచి ఏర్పడిన ఖాళీని పూరించడానికి ఉపఎన్నిక జరుగుతుంది. ఈ ఉపఎన్నిక దిగువ కార్యక్రమం ప్రకారం జరుగుతుంది:-

1. ప్రకటన ప్రచురణ 8-9-1964
2. అభ్యర్థి పత్రాలను దాఖలుచేయడానికి చివరి రోజు 10-9-1964
3. అభ్యర్థిపత్రాల పరిశీలన 14-9-1964
4. అభ్యర్థిత్వాల ఉపసంహరణకు చివరితేదీ 17-9-1964
5. అవసరమైనట్లయితే పోలింగు జరిగేతేదీ 11-10-1964
6. ఎన్నికలు పూర్తి చేయ వలసిన తేదీ 17-10-1964

మీ ఉపాధ్యాయులకు మీరు
ఋణపడి వున్నారు
దానిని మీరు తీర్చారా?
ఉపాధ్యాయుల దినము
సెప్టెంబరు 5
1964
ఉపాధ్యాయుల
జాతీయ సంక్షేమ నిధికి
ఉదారముగా విరాళాలివ్వండి

ఇంటర్ రైల్వే టోర్నమెంటుపై రాళ్ళవర్షం

ఏడుగురు ఆర్.పి.యఫ్. సిబ్బంది, ఒకయువకునికి గాయాలు

గౌహతి, సెప్టెంబరు 2 (పి.టి.ఐ)

నిన్నటిరోజున ఇక్కడ మాలిగాన్ స్పోర్ట్స్ స్టేడియంలో ఇంటర్ రైల్వే ఫుట్‌బాల్ సెమిఫైనల్ టోర్నమెంటు జరుగుతూండగా. కొందరు బయట నుండి రాళ్లు రువ్విన కారణంగా రైల్వే రక్షణసిబ్బందికిచెందిన ఏడుగురు గాయపడ్డారు. ఈ సంఘటనలో గాయపడ్డ రైల్వే రక్షణసిబ్బందిని. ఒక కుర్రవాడిని హాస్పిటల్‌లో చేర్చారు.

టోర్నమెంటు కమిటీప్రవేశరుసుమునకు నిర్ణయించిన రేట్లకు నిరసనతెలుపుతూ కొందరు స్టేడియం బయటినుండి రాళ్లు రువ్వారు.

రాళ్ళవర్షంనుండి తప్పించుకోవటానికి ప్రేక్షకులు పోలీసులు గ్రౌండ్‌లోకి పరిగెత్తుకొనివెళ్లి సందువల్ల కొంతసేపు టోర్నమెంటును ఆపవలసి వచ్చింది.

అట్టావా సభ నిర్ణయాలు వర్ధమాన దేశాలకు ప్రయోజనకరం
భారత విద్యామంత్రి శ్రీ చాగ్లా ప్రకటన

లండన్, సెప్టెంబర్ 4 (రాయిటర్)

అట్టావాలో జరిగిన కామన్వెల్త్ విద్యామంత్రుల సభ "జయప్రదంగా" జరిగినదని, ఆసందర్భంలో జరిగిన నిర్ణయాలు వర్ధమానదేశాలకు ప్రయోజనకరమని భారత విద్యాశాఖ మంత్రి శ్రీ యమ్. సి. ఛాగ్లా నిన్న ఇక్కడ ప్రకటించారు.

కెనడానుండి స్వదేశానికి తిరిగి వెడుతూ నిన్న ఇక్కడికి ఆయన వచ్చారు. విద్యా సంస్థలలో ఉపయోగించే పరికరాలను సరఫరా చేయడంలోను, సాంకేతిక విద్యావ్యాప్తికి నిధులనంత ఎక్కువగా వర్ధమాన దేశాలకు తోడ్పడగలమని సంపన్న దేశాలు వాగ్దానం చేసినట్టు ఆయన పేర్కొన్నారు.

వేడాయన ఇక్కడి నుండి స్వదేశానికి బయలుదేరుతారు.

బొంతపల్లిలో బాలసభ

బొంతపల్లి, సెప్టెంబర్ 4

వంశాయతీ సమితిబ్లాకు సరాపురం ముఖ్యసేవిక శ్రీమతి హేమావతి ఆధ్వర్యమున స్థానిక పాఠశాలలో బాలసభ ఏర్పాటు చేయనైనది. అధ్యక్షుడుగా జి. జనార్దన (5వ తరగతి) కార్యదర్శిగా ఎ. లక్ష్మయ్య (5వ తరగతి) ఎన్నికైనారు.

రజకవృత్తివారిలో ఐక్యత ఆవశ్యకత
మంథెన సమావేశంలో చల్లా నరసింహులు విజ్ఞప్తి

సికిందరాబాద్, సెప్టెంబర్ 3

కరీంనగరం జిల్లా మంథెనతాలూకాకు చెందిన రజకవృత్తివారు మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ మంథెన రాజయ్య అధ్యక్షతన గతమాసం 25 న సమావేశమైనారు.

ఆంధ్రప్రదేశ్ రజకవృత్తి సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ చల్లా నరసింహులు రజక వృత్తివారిలో ఐక్యతకై విజ్ఞప్తిచేశారు.

మంథెనలో ధోబీఘాట్ నిర్మించాలని, హామీగుసోడా, నీలి, టినోపాల్ మొదలైన అవసరవస్తువులను సరఫరా చేయడానికి కన్స్యూమర్స్ స్టోర్ ఏర్పాటు చేయాలని సమావేశంలో తీర్మానాలు చేశారు.

శ్రీ కొల్లూరు లింగయ్య అధ్యక్షుడుగాను, శ్రీ కొండపర్తి పోశాలు ఉపాధ్యక్షుడుగాను, శ్రీ కొండపర్తి పక్కయ్య కార్యదర్శిగాను, పోతురాజు పోతయ్య సహాయ కార్యదర్శి శ్రీ కొల్లూరు రాసుమల్లు కోశాధికారిగాను, శ్రీయుతులు కొండపర్తి అప్పయ్య, కొల్లూరు బాలయ్య, కొండపర్తి పుల్లయ్య, కొండపర్తి లచ్చయ్య, పోతరాజు మల్లయ్య, కొల్లూరు వెంకయ్య కార్యవర్గ సభ్యులుగాను ఎన్నికైనారు.

నేడే చూడండి! నేడే చూడండి!!
ప్రతి ఆటా ప్రేక్షకులతో క్రిక్కిరిసినది. ప్రతి దృశ్యాన్ని, పన్నెళాన్ని ప్రేక్షకులు అమితంగా శ్లాఘిస్తున్నారు....
మధుర సంగీతం, మరచిపా మరపు రాని పాటలు, నృత్యాలతో అత్యంత విదోదాన్ని కల్గించే....
ఎస్. డి. నారంగ్ వారి

షేహనాయ్
(ఈస్ట్‌మన్ కలర్)
నటీనటులు: విశ్వజీత్, రాజశ్రీ, జానీవాకర్, ప్రవీణ్ చౌదరి, రెహమాన్, నిరూపరాయ్, చాంద్ ఉస్మానీ, లీలాచిట్నీస్, హనీఇరానీ
నిర్మాత, దర్శకుడు: ఎస్. డి. నారంగ్ సంగీతం: రవి
పాటలు రాజేంద్రకృష్ణ
రాయల్ హైదరాబాద్ నటరాజ్ సికిందరాబాద్
నేడు, రేపు 4 ఆటలు: 12-15, 3-15, 6-15, 9-30
అడ్వాన్స్ బుకింగు 11-00 నుంచి 1-00 గంటల వరకు
తిరిగి 5-00 నుండి 7-00 వరకు
రఘువీర చిత్రమందిర్ వర్షిణి
గుల్‌జార్ కిడరి
—ధనలక్ష్మి పిక్చర్స్ రిలీజ్—

12వ సంయుక్తవారం!
విఠల్ ప్రొడక్షన్స్ వారి
అగ్గిపిడుగు

నిర్మాత, దర్శకుడు: బి. విఠలాచార్య
సంగీతం: రాజన్-నాగేంద్ర
ఎస్. టి. రామారావు, కృష్ణకుమారి, రాజనాల, నాగయ్య, బాలకృష్ణ, రాజశ్రీ, జయంతి
సాగర్ హైదరాబాద్
అలంకార్ సికిందరాబాద్
రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30
ఇంకా
ప్రభాత్—నిజామాబాద్
6వ వారం: మార్కండేయ
వరంగల్
తదుపరిమార్పు: హనుమాన్ టాకీస్
రాయచూర్
-పూర్తి రిలీజ్-

Printed by K. R. Pattabhiram, B.A for the Proprietors at the Deccan Chronicle Press. 76 Sarojini De Road, Secunderabad. Managing Edi- tor & Publisher: K. R. Nandagopal, L.M.E. Editor: Gora Sastry.